సాక్షి 24|7

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం 24-8-2017





లక్కీడిప్‌లో గణపతి లడ్డూ ప్రసాదం



ఉత్సవాల కరపత్రాన్ని విడుదల చేస్తున్న దృశ్యం

నెల్లూరు రూరల్ : నగరంలోని వేదాయపాళెం సెంటర్‌లోని వేదగణపతి ఆలయంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేస్తున్న 516 కేజీల లడ్డూ ప్రసాదాన్ని లక్కీడిప్ ద్వారా భక్తులకు అందజేస్తామని సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. వేదాయపాళెం సెంటర్‌లో బుధవారం ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. భక్తులు పేర్లు నమోదు చేసుకుంటే కూపన్లు అందజేస్తామన్నారు. ఈ నెల 31న లక్కీడిప్ నిర్వహించి విజేతలకు ప్రసాదం అందజేస్తామన్నారు. సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లకు జీపీఎస్ తప్పనిసరి

నెల్లూరు (అర్బన్): జిల్లాలోని ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ల యజ మానులు తమ వాహనాలకు సెప్టెంబర్ 4లోగా తప్పనిసరిగా జీపీఎస్ పరికరాన్ని ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ముత్యాలరాజు బు.దవారం ఒక ప్రకటనలో సూచించారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునే చర్యల్లో భాగంగా జీపీఎస్‌ను అమల్లోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. జీపీఎస్ పరికరాన్ని ఏర్పాటు చేసుకోని ట్రాక్టర్లను రీచ్‌ల్లోకి అనుమతించబోమని తెలిపారు.

కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికులను క్రమబద్ధీకరించాలి

నెల్లూరు(వీఆర్సీసెంటర్) : కాంట్రాక్ట్ విద్యుత్ కార్మికులను క్రమబద్ధీకరిచాలని యూనైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్ కోరారు. బుధవారం కార్మిక సంఘాల నాయకులు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై తిరుపతిలో ఏపీఎస్‌పీడీసీఎల్ సీఎండీ హెచ్‌వై దొరను కలిసి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించాలని, మీటర్ రీడర్లకు వేతనం చెల్లించాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10లక్షల నష్టపరిహారం అందజేయాలని కోరారు. తమ డిమాండ్లను పరిష్కరించని పక్షంలో సెప్టెంబర్ 30 తర్వాత సమ్మెకు దిగుతామని నోటీసు అందజేశారు. సీఎండీని కలిసిన వారిలో ఎస్‌పీడీసీఎల్ మీటర్ రీడర్స్ జనరల్ సెక్రటరీ ఎస్‌కే హజరత్‌వలి, విజయకుమార్, వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బీవీ సురేష్, బీఎంఎస్ యూనియన్ నాయకులు భాస్కర్‌రెడ్డి, ఏపీ లోడింగ్ అన్ లోడింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆరోగ్యదాస్, బిల్‌కలెక్టర్ అసోసియేషన్ నాయకులు కామేష్. కృష్ణ, పీ రామయ్య, జీఎస్‌బాబు, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సీఎండీ హెచ్‌వై దొరకు సమ్మె నోటీసు అందజేస్తున్న నాయకులు

ఫర్నిచర్ ఎక్స్‌పో ప్రారంభం



ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న ఏవీఎస్ కృష్ణమోహన్‌రెడ్డి

నెల్లూరు (మినీబైపాస్): నగరంలోని మినీ బైపాస్ రోడ్డులోని మహేశ్వరి పరమేశ్వరి కల్యాణ మండపంలో శ్రీవైజయంతి ఫర్నిచర్ వరల్డ్ ఆధ్వర్యంలో ఫర్నిచర్ ఎక్స్‌పో బుధవారం ప్రారంభమైంది. స్టేట్ జీఎస్టీ జాయింట్ కమిషనర్ ఏవీఎస్ కృష్ణమోహన్ రెడ్డి, ట్యాక్స్ బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు ఏవీఎస్ కృష్ణమోహన్ ముఖ్యఅతిథులుగా హాజరై ఎక్స్‌పోను ప్రారంభించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వారం రోజుల పాటు ఫర్నిచర్ ఎక్స్‌పోను నిర్వహిస్తున్నట్లు వైజయంతి ఫర్నిచర్ వరల్డ్ అధినేతలు పాండురంగారెడ్డి, నిరంజన్ రెడ్డి, తులసీరామిరెడ్డి తెలిపారు. ప్రదర్శనలో సుమారు 100 రకాల ఫర్నిచర్ మోడళ్లను అందుబాటులో ఉంచామని చెప్పారు. బజాజ్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో కొనుగోళ్లపై 40 శాతం రాయితీ, జీ రో పర్సెంట్ లోను సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


సాక్షి 24|7

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం 24-8-2017



ప్రధాన నిందితుడు కృష్ణసింగ్‌ను (చేతులు కట్టుకున్న వ్యక్తి) విలేకరులకు చూపిస్తున్న ఎస్పీ రామకృష్ణ (ఫైల్)



కాల్ డేటాపై గురి

- కృష్ణసింగ్ కాల్ లిస్ట్‌లో ప్రముఖుల నంబర్లు
- టీడీపీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతల నంబర్లే అధికం
- పోలీసు అధికారులతోనూ సంభాషణలు

సాక్షి ప్రతినిధి, నెల్లూరు :

అధికార తెలుగుదేశం పార్టీలో క్రికెట్ బుకీలు ఎవరు.. పంటర్లు ఎవరు.. బుకీలకు ముఖ్యనేతలతో ఉన్న ఆర్థికపరమైన లావాదేవీలేమిటి.. కృష్ణసింగ్‌తో బాగా పరిచయం ఉన్న అధికార పార్టీ నేతలు ఎవరు.. ఏ స్థాయిలో వారి ఆర్థిక అవసరాలను కృష్ణసింగ్ తీర్చాడు. జిల్లాలో హాట్ టాపిక్‌గా మారిన అంశాలివి. కృష్ణసింగ్ ఫోన్ కాల్ డేటా బయటపడితే అనేక మంది ప్రముఖుల గుట్టురట్టయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో అందరి దృష్టితోపాటు పోలీసుల గురి కృష్ణసింగ్ కాల్ డేటాపైనే ఉంది. ఇతర జిల్లాలకు చెందిన టీడీపీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతల నంబర్లు కృష్ణసింగ్ డేటాలో ఉన్నట్టు సమాచారం.

కొనసాగుతున్న ఉత్కంఠ

జిల్లాలో తీవ్ర సంచలనం సృష్టించిన - మిగతా 8లో.. ▶

ఆంధ్రకేసరి.. నీవే సరి

14లో



ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి కలెక్టర్ ముత్యాలరాజు నివాళి అర్పించారు.

టార్గెట్ వైఎస్సార్ సీపీనా.. బెట్టింగులా!

- విచారణ పేరుతో ఎమ్మెల్యేలను వేధిస్తున్నారు
- అధికార పార్టీ వారిని వదిలి ప్రతిపక్ష నేతలపై వేధింపులా!
- బెట్టింగ్ విచారణలో టీడీపీ నేతల జోక్యం
- ఎమ్మెల్యేలు కాకాణి, అనిల్‌కుమార్‌యాదవ్, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

నెల్లూరు (సెంట్రల్):

ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ లక్ష్యం క్రికెట్ బెట్టింగ్‌లపైనా లేక అధికార పార్టీ ఆదేశాలతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలపైనా అని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రశ్నించారు. మాగుంట లేఅవుట్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, నెల్లూరు రూరల్, నగర ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్, జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి - మిగతా 8లో.. ▶

నగరంలో నరకం

- కొలిక్కిరాని అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు
- తాగునీటి ఎద్దడితో జనం సతమతం
- కౌన్సిల్ సమావేశం నిర్వహించి 10 నెలలు
- కో–ఆప్షన్ సభ్యుల ఎంపిక కోసం నేడు హడావుడి సమావేశం



సాక్షి ప్రతినిధి, నెల్లూరు :

నెల్లూరు నగరంలోని పరిస్థితులు ప్రజలకు నరకాన్ని చూపెడుతున్నాయి. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, పైప్‌లైన్ నిర్మాణ పనులు సుదీర్ఘంగా సాగుతున్నాయి. 80 శాతానికిపైగా రోడ్లను తవ్వేసి ఏదో ఒక పని చేస్తుండటంతో కొత్త కష్టాలు వెంటాడుతున్నాయి. తాగునీటి ఎద్దడి తారస్థాయికి చేరింది. దోమల బెడద, కోతుల బెడద వంటి సమస్యలు యథాతథంగా ఉన్నాయి. కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తున్నా ఏ ఒక్కటీ పరిష్కారం కాని పరిస్థితి నెలకొంది.. కనీసం అర్థవంతమైన చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవడం కోసం కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తారా అంటే అదీ లేదు. చట్టాలను సైతం తూట్లు పొడిచేలా అధికార పార్టీ నగర పాలన సాగిస్తూ ప్రజలను సమస్యల ఊబిలోకి నెట్టేస్తోంది. ఇలాంటి పరిస్థితుల నడుమ గురువారం హడావుడిగా కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. అది కూడా ఐదుగురు కో–ఆప్షన్ సభ్యుల ఎంపిక కోసమే నిర్వహిస్తుండటం కొసమెరుపు.

సమావేశం నిర్వహించి 10 నెలలైంది

గత ఏడాది అక్టోబర్ 28న కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఆ తరువాత సమావేశం నిర్వహించిన దాఖలాలే లేవు. మున్సిపల్ చట్టాల ప్రకారం కౌన్సిల్ సమావేశాలు నిర్వహించాలని ప్రతిపక్ష పార్టీలు నోటీసులు ఇస్తే పట్టించుకోవడం లేదు. నగరంలో సమస్యల తీవ్రత పెరుగుతోంది. రూ.1,160 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, పైపులైన్ పనులు చేస్తున్నారు. దీంతో నగరంలోని రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యాయి. ప్రధాన రహదారులు సహా 80 శాతం రోడ్లపై ఇవే పనులు జరుగుతుండటంతో నిత్యం హైదరాబాద్‌ను తలపించేలా ట్రాఫిక్ కష్టాలు కొనసాగుతున్నాయి.

తాగునీటికీ కటకట

50 ఏళ్ల కాలంలో ఎన్నడూలేని విధంగా నగరంలో ఈ నెలలో మంచినీటికి కరువు - మిగతా 2లో.. ▶

గంగపుత్రులపై శీతకన్ను

తోటపల్లి గూడూరు : సముద్రాన్నే నమ్ముకుని జీవించే మత్స్యకారుల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం శీతకన్ను వేసింది. ఓ వైపు సముద్రంలో మత్స్య సంపద తగ్గిపోతుండటంతో తగిన ఆదాయం లేక గంగపుత్రులు అవస్థలు పడుతున్నారు. మరోవైపు డీజిల్ రాయితీ పథకాన్ని ప్రభుత్వం అటకెక్కించడంతో వేటకు వెళ్లలేకపోతున్నారు. 2004లో సంభవిం చిన సునామీ అనంతరం మత్స్యకారుల జీవితాలు కళ తప్పాయి. వరుస తుపాన్లు, వాయుగుండాలతో వేట సక్రమంగా సాగడం లేదు. ఇదిలావుంటే.. సముద్ర తీరం వెంబడి ఏర్పాటవుతున్న పరిశ్రమలతో సముద్రంలో అలజడి పెరిగి మత్స్య సంపద భారీగా తగ్గిపోయింది. ఈ పరిస్థితుల్లో వేటనే జీవనాధారం చేసుకుని జీవిస్తున్న మత్స్యకారులు పస్తులతో కాలం వెళ్లదీయాల్సి వస్తోంది.

మరోవైపు తరచూ పెరుగుతున్న డీజిల్ ధరలు కుంగదీస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో డీజిల్ రాయితీ పథకం చేరువ కాకపోవడంతో గంగపుత్రులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

రాజన్న హయాంలో అమల్లోకి..

జిల్లాలో కావలి నుంచి తడ వరకు గల 13 తీరప్రాంత మండలాల్లో దాదాపు 70వేల మంది మత్స్యకారులు వేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వీరిలో 40 వేల మంది ఇంజిన్ బోట్లపై సముద్రంలోకి వెళుతుండగా.. మరో 30 వేల మంది సాధారణ పడవల సాయంతో వేట సాగిస్తున్నారు. కాగా ఇంజిన్ బోట్లతో వేట సాగించే మత్స్యకారులకు డీజిల్ ఖర్చు అధికంగా ఉంటోంది. 2014లో సునామీ కారణంగా తీవ్రంగా నష్టపోయిన గంగపుత్రులను ఆదుకునేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అదే ఏడాది నుంచి హెచ్ డీఎస్ (డీజిల్ రాయితీ) పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి తెచ్చారు. లీటర్ డీజిల్‌కు రూ.6.03 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాయితీ ఇవ్వడమే కాకుండా.. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి లీటరుకు మరో రూ.3 చొప్పున సబ్సిడీ ఇప్పించారు. ఆయన హయాంలో మత్స్యకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మొత్తంగా లీటరు డీజిల్‌పై రూ.9.03 చొప్పున రాయితీ అందేది. మెకనైజ్డ్ బోటుకు నెలకు 3 వేల లీటర్లు, మోటారైజ్డ్ బోటుకు 300 లీటర్ల చొప్పున సబ్సిడీపై డీజిల్ పంపిణీ అయ్యేది.

ఆరేళ్లుగా ఆపేశారు

జిల్లాలో 28 మర పడవలు, 5,350 ఇంజిన్ బోట్లు ఉన్నట్టు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. డీజిల్ రాయితీ పథకం వర్తించాలంటే మత్స్యకారులు తమ బోట్లను రిజిస్ట్రేషన్ చేయించుకుని ఇంధన పాస్ పుస్తకం పొందాలి. బోట్ల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని అధికారులు పదేళ్ల నుంచి చేపట్టలేదు. దీంతో జిల్లాలో దాదాపు 18 మర పడవులు, మరో 2 వేల ఇంజిన్ బోట్ల యజమానులు రిజిస్ట్రేషన్ల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఇదిలావుంటే.. గతంలోనే బోట్ల రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి 6 సంవత్సరాలుగా డీజిల్ సబ్సిడీ పథకం వర్తించడం లేదు.

చిన్నచూపు తగదు



మత్స్యకారుల సంక్షేమం విషయంలో చిన్నచూపు తగదు. ఇంజిన్ బోట్లకు రిజిస్ట్రేషన్ చేయించుకుని అర్హత పొందిన వేలాది మంది మత్స్యకారులు డీజిల్ రాయితీ పథకం కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అర్హులైన మత్స్యకారులందరికీ రాయితీపై డీజిల్ సరఫరా చేయాలి. ఈ పథకాన్ని కొనసాగిస్తే అణగారిన మా బతుకుల్లో కొంతైనా వెలుగొస్తుంది.

– ముత్యాల మల్లికార్జున్, మత్స్యకార నాయకుడు

నగరంలో నరకం

▶మొదటి పేజీ తరువాయి

ఏర్పడింది. పాలకులకు ముందుచూపు మందగించి యాక్షన్ ప్లాన్ రూపొందించకపోవడంతో చెరువులు, సమ్మర్ స్టోరేజి ట్యాంకుల్లో నీళ్లు అడుగంటిపోయాయి.

నగర ప్రజల అవసరాలకు రోజుకు 102 ఎంఎల్‌డీ నీరు విడుదల కావాల్సి ఉంది. ప్రస్తుతం ఉదయం, సాయంత్రం రెండు పూటలా కలిపి 80 ఎంఎల్‌డీ మాత్రమే విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో నీటి సమస్యపై చర్చించాలని ప్రతిపక్షాలు కోరినా.. నీటి సమస్య పరిష్కరించాలని కమిషనర్‌కు ఎమ్మెల్యేలు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదు. సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలు సూచించేందుకు వీలుగా కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని కోరినా ఫలితం లేదు. మరోవైపు నెల్లూరు నగరం దోమలకు పేరుగాంచింది. అధికారులు దోమల దండయాత్ర పేరుతో కార్యక్రమాలు నిర్వహించారు. దోమల బెడద తీరకపోగా రెట్టింపయ్యాయి. నగరమంతా అస్తవ్యస్తంగా తవ్వడంతో దోమలు మరింత విజృంభిస్తున్నాయి. మరోవైపు పందులు, కోతుల బెడద అధికంగా ఉంది. దోమలు, పందులు, కోతుల కట్టడికి సుమారు ఏటా రూ.2.20 కోట్లు బడ్జెట్‌ను విడుదల చేస్తున్నారు. అవన్నీ ఎంత మేర ఖర్చువుతున్నాయనేది ప్రశ్నార్థకంగా మారాయి.

నేడు కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక

ఐదుగురు కో–ఆప్షన్ సభ్యులను ఎన్నుకునేందుకు పాలకపక్షం ఏర్పాట్లు చేసింది. ఇందుకోసం గురువారం కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు బీద రవిచంద్ర సమీప బంధువు పోనబోయిన ఓంప్రకాష్‌యాదవ్, మాజీ మంత్రి ఆదాల ప్రభాకర్‌రెడ్డి అనుచరుడు స్వర్ణా వెంకయ్య, బీజేపీ నగర అధ్యక్షుడు ఈశ్వరయ్య సతీమణి మండల కామాక్షిలను మాజీ కార్పొరేటర్ల కోటాలో కో–ఆప్షన్ పదవులకు ఎంపిక చేశారు. మైనార్టీ కోటా కింద మాజీ కార్పొరేటర్ జరీనా సుల్తానా, వ్యాపారి బేరమక్ జైన్ ఎంపిక కోసం ఎన్నిక నిర్వహించనున్నారు.



మతసామరస్యానికి నెల్లూరు ప్రతీక



మాట్లాడుతున్న నగర మేయర్ అజీజ్

నెల్లూరు (పొగతోట) : జిల్లాలో కులమతాలతో సంబంధం లేకుండా ప్రజలందరూ కలిసి పండగలు జరుపుకోవడం మతసామరస్యానికి నెల్లూరు ప్రతీకగా నిలుస్తుందని నగర మేయర్ అబ్దుల్‌అజీజ్ అన్నారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలోని తన చాంబర్‌లో వినాయకచవితి ఉత్సవాలు, నిమజ్జంపై వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో మేయర్ మాట్లాడారు. రాష్ట్రంలో ఇతర కార్పొరేషన్లలో లేని విధంగా పండగల నిర్వహణకు నెల్లూరు కార్పొరేషన్ నిధులు కేటాయిస్తుందన్నారు. వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా సంతపేట నాలుగుకాళ్ల మండపం నుంచి రంగనాయకులపేట, తిక్కన పార్కు వరకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఉత్సవ విగ్రహాలు ఊరేగింపుగా వచ్చేందుకు అవసరమైన ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. రోడ్డుకు ఇరువైపుల భారీ కేడ్ల నిర్మాణం, ఉత్సవ విగ్రహాల స్వాగత వేదిక, విద్యుత్ దీపాల ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. నగరంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిమజ్జనం తిలకించేందుకు వచ్చే మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామన్నారు. గణేష ఉత్సవ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు పెన్నానదిలో తగినంత నీరు అందుబాటులో లేదన్నారు. పెన్నానదిలో ఇసుకతో బండ్ నిర్మించి నీటిని పంపింగ్ చేసి 8 అడుగులు నీరు వచ్చేలా మడుగు ఏర్పాటు చేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ కమిషనర్ ఢిల్లీరావు, నెల్లూరు తహసీల్దార్ ముత్యం నరసింహులు, కార్పొరేషన్ ఎస్ఈ రవికృష్ణరాజు, శానిటేషన్ ఆఫీసర్ శివనాగేశ్వరరావు, మూడో నగర సీఐ పాపారావు, కార్పొరేటర్లు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

క్యాట్‌లో వేదసంహితకు ప్రథమ ర్యాంక్



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

నెల్లూరు(టౌన్) : క్యాట్‌లో జెనెక్స్ విజన్ అకాడమీకి చెందిన విద్యార్థిని వేదసంహితకు జాతీయస్థాయిలో మొదటి ర్యాంక్ వచ్చిందని అకాడమీ డైరెక్టర్లు వెంగళ్‌రెడ్డి, కొండలరావు తెలిపారు. బుధవారం నెల్లూరులోని హరనాథపురంలో ఉన్న జెనెక్స్ అకాడమీలో ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేదసంహిత 200కు గాను 173 మార్కులు సాధించిందన్నారు. సుప్రియ, మాలతీ 163, ప్రేమపవన్, పాయర్‌జైన్ 157, పురషోత్తం 156, శ్రావణి 147, రవికుమార్ 146 మార్కులు సాధించారని చెప్పారు. వీరితో పాటు మరో ఏడుగురు విద్యార్థులకు 105కు పైగా మార్కులు వచ్చాయన్నారు. క్యాట్ కోర్సులో క్వాలీఫై అయిన విద్యార్థులు సీఎంఏ ఇంటర్ కోర్సులో నేరుగా ప్రవేశం పొందవచ్చని తెలిపారు.

భవిష్యం



మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.

మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

భూ రికార్డుల డిజిటలైజేషన్ తప్పనిసరి

- ఆర్జేడీ ఝాన్సీరాణి



మాట్లాడుతున్న సర్వే సెటిల్‌మెంట్ రికార్డ్స్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఝాన్సీరాణి

నెల్లూరు (అర్బన్) : రైతులకు సంబంధించిన భూమి రికార్డులు శిథిలమవుతున్న నేపథ్యంలో డిజిటలైజేషన్ తప్పని చేస్తున్నట్లు సర్వే, సెటిల్ మెంట్స్ రికార్డ్స్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఝాన్సీరాణి అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని గోల్డెన్ జూబ్లిహాలులో బుధవారం జిల్లాలోని సర్వే యర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి మాట్లా డారు. భూ సమస్యల పరిష్కారానికి సర్వేయర్లు ప్రధాన భూమిక పోషించాల్సి ఉందన్నారు. భూమి విలువలు రోజు, రోజుకు పెరిగిపోతుండ టంతో సర్వే సమస్యలు పెరిగి చివరికి శాంతిభద్ర తల సమస్యలుగా మారిపోతున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే సకాలంలో సర్వే పనులు పూర్తి చేయాలని కోరారు. భూ రికార్డులు శిథిలమవుతున్న తరు ణంలో అన్ని రికార్డులను కంప్యూటరీకరిస్తున్నామ న్నారు. అందులో భాగంగానే ఫీల్డ్ మెజర్‌మెంట్ డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందన్నారు. మీ సేవ కార్యాలయాల ద్వారా వచ్చే సమస్యలను నిర్ణీత కాలవ్యవధిలో సర్వే చేయాలని కోరారు. మారుతున్న కాలానుగుణంగా సర్వేయర్లకు అధు నాతన సర్వే పరికరాలు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా సర్వే, ల్యాండ్ రికార్డ్స్ ఏడీ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల బ్యాక్‌లాగ్ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన



బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి హాజరైన దివ్యాంగులు

నెల్లూరు (అర్బన్) : జిల్లాలో 2015–16కి సంబంధించి ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన బుధవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో జరిగింది. కలెక్టరేట్ పరిపాల నాధికారి దూబగుంట మధుసూదనశర్మ పర్యవే క్షణలో ఈ పరిశీలించారు. మొత్తం 15 దివ్యాంగ పోస్టుల భర్తీకి అర్హులైన 25 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలన చేశారు. జూనియర్ అసి స్టెంట్లు, టైపిస్టులు, వాచ్‌మెన్ తదితర 15 పోస్టుల భర్తీకి ఒకటిన్నర సంవత్సరం క్రితం నోటిఫికేషన్‌ను జిల్లా అధికారులు జారీ చేశారు. అప్పట్లో సుమారు 900 మంది ఈ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వికలాంగుల సంక్షేమ శాఖ ఈ నియామకాల్లో అలసత్వం ప్రదర్శించడంతో ఈ పోస్టుల భర్తీ ప్రక్రియను రెవెన్యూ అధికారులకు కలెక్టర్ అప్పగించారు. దీంతో ప్రస్తుతం కీళ్లు, ఎముకలు, కన్ను, చెవిటి, మూగ తదితర లోపాలున్న అర్హత గల అభ్య ర్థుల సర్టిఫికెట్‌లను పరిశీలించారు. త్వరలోనే ఎంపిక చేసిన వారికి పోస్టులు ఇవ్వనున్నారు.

వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలి

– వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌కు చీఫ్ సెక్రటరీ దినేష్‌కుమార్ ఆదేశాలు

నెల్లూరు(అర్బన్) : రాష్ట్రంలో వర్షాలు కురుస్తు న్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశ ముందని, వీటి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ దినేష్‌కు మార్ ఆదేశించారు. బుధవారం ఆయన విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ముత్యాలరాజుతో మాట్లాడారు. సీజనల్ వ్యాధులకు ప్రధాన కారణమైన దోమలు పెరగ కుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక పరిస్థితులను బట్టి కలె క్టర్లు ప్రభుత్వ ప్రణాళికను సమీక్షించుకుంటూ చేర్పులు, మార్పులు చేసుకుంటూ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

గృహనిర్మాణ శాఖ పరిధిలోని అర్బన్ హౌసింగ్, ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీములో మంజూరైన ఇళ్లను లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని చీఫ్ సెక్రటరీ కోరారు. ఉపాధి హామీ పథకంలో ఎన్టీఆర్ జలసిరి, ఉపాధి పను లపై సమీక్షించారు. కలెక్టర్ ముత్యాలరాజు మాట్లాడుతూ శాఖల పరంగా నెల్లూరు జిల్లాలో చేపట్టిన పనులను వివరించారు. కార్యక్రమం లో ఇన్‌చార్జ్ జేసీ వెంకటసుబ్బారెడ్డి, డీఆర్వో వెంకటసుబ్బయ్య, నగరపాలక సంస్థ కమిష నర్ ఢిల్లీరావు, ఐసీడీఎస్ ఇన్‌చార్జ్ పీడీ ప్రశాంతి, డ్వామా పీడీ హరిత, హౌసింగ్ పీడీ ఎన్.రామ చంద్రారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నెల్లూరు వాతావరణం

గరిష్టం: 36.9°/ కనిష్టం: 28.4°

నేడు
అక్కడక్కడా వర్షం కురిసే అవకాశం.
గాలులు వీచే అవకాశం.
ఉదయం వేడిగా ఉంటుంది
గరిష్టం: 36 సీ, కనిష్టం: 28 సీ

శుక్రవారం
గాలులు వీచే అవకాశం.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
ఉదయం ఆహ్లాదంగా ఉంటుంది.
గరిష్టం: 34 సీ, కనిష్టం: 26 సీ.

శనివారం
చిరుజల్లులు కురిసే అవకాశం.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
ఉదయం వేడిగా ఉంటుంది.
గరిష్టం: 35 సీ, కనిష్టం: 27 సీ

సోమశిలలో 6.57 టీఎంసీలు

సోమశిల: సోమశిల జలాశయంలో బుధ వారం సాయంత్రానికి 6.572 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయం నుంచి నెల్లూరు ప్రజల తాగునీటి అవసరాల దృష్ట్యా 50 క్యూసె క్కులను విడుదల చేస్తున్నారు. జలాశయంలో 81.485 మీటర్ల నీటిమట్టం నమోదైంది. సగ టున 35 క్యూసెక్కుల నీరు ఆవిరి రూపంలో వృథా అవుతోంది.

కండలేరులో 3.64 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో బుధ వారం నాటికి 3.643 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయ ఈఈ సురేష్ తెలిపారు. సత్యసాయిగంగ కాలువకు 280, లోలెవల్ స్లూయిస్‌కు పది క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నామని వివరించారు.

ఇగ్నో అడ్మిషన్స్‌కు 28 వరకు గడువు పెంపు

నెల్లూరు (టౌన్) : ఇందిరాగాంధీ జాతీయ సార్వ త్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ, పీజీ డిప్లొమో, బీకాం (అకౌంట్స్, ఫైనాన్స్) కోర్సులకు దర ఖాస్తు చేసుకునేందుకు ఈ ల 28వ తేదీ వరకు గడువు పెంచినట్లు అధ్యయన కేంద్రం సమన్వ యకర్త సురేంద్రనాథ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, డిప్లొమో, పీజీ డిప్లొమో కోర్సు లకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ సౌకర్యం ఉందన్నారు. డిగ్రీ, పీజీ, డిప్లొ మో, పీజీ డిప్లొమో కోర్సులకు దరఖాస్తు ఫీజుల రూ.200 , బీకాం అకౌంట్స్, ఫైనాన్స్ దరఖాస్తు ఫీజు రూ.780 చెల్లించాలన్నారు. మరిన్ని వివ రాలకు 0861–2301316, 9490426256 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	– 7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	– 15 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	– 5 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాం

వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాం

ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాం

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

నెల్లూరు బులియన్

24 క్యారెట్ల బంగారం
ఒక గ్రామ్ రూ.3,006

22 క్యారెట్ల బంగారం
ఒక గ్రామ్ రూ.2,783

వెండి కిలో రూ.40,200

వెండి గ్రాము రిటైల్ ధర రూ.42.10

(బులియన్ మార్కెట్ సమాచారం మేరకు)

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ చికెన్ ధరలు

బ్రాయిలర్	* 92
లేయర్	* 82
బ్రాయిలర్ చికెన్	*152
స్కిన్‌లెస్ చికెన్	* 178
లేయర్ చికెన్	* 140

నిమ్మ ధరలు(బస్తా)

	సన్నవి	పెద్దవి	పండ్లు
వెంకటగిరి	500	1200	600
పొదలకూరు	1000	2400	600
గూడూరు	600–800	900–1400	300–600

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దేశ పశ్చిమ తీరం వెంబడి చెదురుమదురుగా ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
35.2°/23.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.7	28.5
కోల్‌కతా	31.8	26.8
బెంగళూరు	28.6	20.6
ముంబై	31.6	26.4
చెన్నై	35.9	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	36.9/28.4	శ్రీకాకుళం	34.4/25.5
అనంతపురం	35.4/24.2	విజయనగరం	34.4/25.5
చిత్తూరు	35.3/26.0	విజయవాడ	34.3/25.2
తిరుపతి	35.3/26.0	ఖమ్మం	34.2/21.6
కడప	35.2/27.5	వరంగల్	32.9/25.0
గుంటూరు	35.2/23.8	విశాఖపట్నం	32.7/26.5
కర్నూలు	35.1/25.0	హైదరాబాద్	32.7/23.8
ఏలూరు	34.8/26.3	రంగారెడ్డి	32.7/23.8
రాజమండ్రి	34.8/26.3	మహబూబ్‌నగర్	32.7/23.0
తాడేపల్లిగూడెం	34.8/26.3	కరీంనగర్	31.8/25.6
ఒంగోలు	34.7/26.1	మెదక్	31.4/21.2
కాకినాడ	34.6/26.0	నిజామాబాద్	30.5/23.8
నల్లగొండ	34.5/24.0	ఆదిలాబాద్	29.8/22.1

బుల్లితెర


www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 బొమ్మ బాట బంగారు బాట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




హెచ్‌బీవో
ఉ.10.49 ఎక్స్‌ఎక్స్‌ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్




మా మూవీస్
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



మూవీస్ నౌ
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పిసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3



స్టార్ గోల్డ్
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



జీ సినిమా
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

గొంతుకోసి యువకుడి దారుణ హత్య

- దుకాణంలో నిద్రిస్తుండగా దుండగుల ఘాతుకం
- గూడూరులో కలకలం
- డాగ్ స్క్వాడ్‌తో పోలీసుల పరిశీలన
- పరారీలో దుకాణంలో పనిచేసే నాగరాజు


రక్తపు మడుగులో నారాయణ మృతదేహం (ఇన్‌సెట్‌లో) నారాయణ (ఫైల్)


దుకాణం వద్ద గుమికూడిన ప్రజలు

గూడూరు: దుకాణంలో నిద్రకు ఉపక్రమించిన యువకుడి గొంతు కోసి దుండగులు దారుణంగా హత్య చేశారు. పట్టణంలోని శాంతినగర్ అండర్‌బ్రిడ్జి వద్ద మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకున్న ఈ ఘటన పట్టణంలో కలకలం రేకెత్తించింది. పోలీసుల వివరాల మేరకు.. పట్టణంలోని జనార్దన్‌రెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న గోవిందు ఆర్ముగం కుమారుడు నారాయణ(38) శాంతినగర్ అండర్‌బ్రిడ్జి కూడలి సమీపంలో గాయిత్రి లైనింగ్ వర్క్స్ దుకాణం నిర్వహిస్తున్నాడు. నారాయణకు వివాహం కాకపోవడంతో బైక్‌ల సీటుకవర్లు, సోఫాలు కుట్టే ఆర్డర్లు ఎక్కువగా ఉన్నప్పుడు అర్ధరాత్రి వరకు పని చేస్తూ దుకాణంలోనే నిద్రించేవాడు. ఈ నేపథ్యంలోనే మంగళవారం రాత్రి దుకాణంలో నిద్రికు ఉపక్రమించగా గుర్తుతెలియని దుండగులు నారాయణ గొంతు కోసి హత్య చేశారు. బుధవారం ఉదయం స్థానికులు రక్తపుమడుగులో పడి మృతి చెంది ఉండడాన్ని చూసి పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో పట్టణ సీఐ సుబ్బారావు, ఎస్సై సుధాకర్ ఘటనా స్థలానికి చేరుకుని హత్య జరిగిన తీరును పరిశీలించారు. మృతుడి సోదరుడు శంకర్‌ను విచారించగా నారాయణకు శత్రువులు ఎవరూ లేరని, ఇంత దారుణంగా హత్య చేయాల్సిన అవసరం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

డాగ్ స్క్వాడ్ పరిశీలన

హత్య జరిగిన తీరును పరిశీలించిన పోలీసులు డాగ్ స్క్వాడ్‌ను తీసుకువచ్చారు. మృత దేహాన్ని పరిశీలించిన డాగ్ పరసర ప్రాంతాల్లో సంచరించి నిలిచిపోవడంతో పోలీసులకు ఎటువంటి ఆదారాలు లభించలేదు.

దుకాణంలో పనిచేసే నాగరాజు దొరికితేనే..

నారాయణ దుకాణంలో వెంకటగిరికి చెందిన నాగరాజు పనిచేస్తున్నాడు. నాగరాజు వారం రోజులుగా వెంకటగిరికి వెళ్లకుండా నారాయణతో కలిసి దుకాణంలోనే ఉంటూ పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి 10.30 గంటల సమయంలో నారాయణ తన ఇంట్లో ఉండగా నాగరాజు ఫోన్ చేసి పిలిచాడని, ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదని కుటుంబసభ్యులు చెబుతున్నారు. నాగరాజు బుధవారం పనికి రాకుండా పరారీలో ఉండడంతో పోలీసులు అనుమానిస్తున్నారు. నాగరాజు దొరికితే హత్యకు సంబంధించి కొంత మేర సమాచారం లభించే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.


డాగ్ స్క్వాడ్‌తో పరిశీలిస్తున్న పోలీసులు

90 కేసుల పాత మద్యం బాటిళ్ల సీజ్


సీజ్ చేసిన మద్యం కేసులను కార్యాలయానికి తరలిస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

గూడూరు: ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బాబూశ్రీధర్, సీఐ కృష్ణారెడ్డి బృందం పట్టణంలో మంగళవారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ముత్యాలపేట ప్రాంతంలో సీహెచ్ శ్రీనివాసులకు చెందిన మద్యం దుకాణంలో గతేడాదికి చెందిన 90 కేసుల మద్యం బాటిళ్లను పట్టుకుని సీజ్ చేశారు. వీటి విలువ సుమారు రూ.4 లక్షల వరకు ఉంటుందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. మద్యం దుకాణాలకు వేలం నిర్వహించే సమయంలో మిగిలిన స్టాకును నిబంధనల మేరకు తిరిగి డిపోకు చేర్చాల్సి ఉండగా, షాపులోని స్టాకును తిరిగి పంపలేదని చెప్పారు. ఎక్సైజ్ సుంకం చెల్లించని కారణంగా సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో గూడూరు ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ప్రసాద్‌రెడ్డి, నాయుడుపేట, వాకాడు సీఐలు శ్రీధర్‌బాబు, జలీల్, తదితరులు పాల్గొన్నారు. కాగా మద్యం దుకాణం అధికార పార్టీకి చెందిన చోటా నాయకుడిది కావడంతో మద్యాన్ని మంగళవారం రాత్రి సీజ్ చేసే క్రమంలో ఎన్‌ఫోర్సు మెంట్ అధికారులు స్థానిక ఎక్సైజ్ అధికారులతో మంతనాలు జరిపి తొలుత తక్కువ స్టాకు ఉన్నట్లుగా సాదాసీదాగా కేసు నమోదు చేశారు. విషయం మీడియా దృష్టికి రావడం, స్టాకు ఎక్కువగా ఉందని ఉన్నతాధికారుల దృష్టికి సమాచారం వెళ్లడంతో తప్పనిసరి పరిస్థితుల్లో తిరిగి వచ్చి సీజ్ చేసినట్లు సమాచారం.

అదుపుతప్పి లారీ బోల్తా: క్లీనర్ మృతి

- డ్రైవర్‌కు తీవ్రగాయాలు


పొలాల్లో బోల్తా పడిన లారీ

దుత్తలూరు: ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి లారీ అదుపుతప్పి బోల్తా పడడంతో క్లీనర్ మృతి చెందగా, డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన నర్రవాడ-దుత్తలూరు మధ్యన జాతీయరహదారిపై మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు...చిత్తూరు జిల్లాకు చెందిన లారీ డ్రైవర్ సయ్యద్‌బాషా ఏపీ04టీయూ1335 నంబర్ లారీలో మూడ్రోజుల క్రితం గుర్రంకొండ నుంచి ఒడిస్సాకు టమాటా లోడు తీసుకెళ్లాడు. అక్కడ టమాటా లోడు దించి శ్రీకాకుళం మీదుగా వస్తూ పొందూరు వద్ద కోళ్లమేతకు పనికి వచ్చే మొక్కజొన్నలను లోడు చేసుకుని పలమనేరులోని పుంగనూరుకు బయలుదేరాడు. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి దుత్తలూరు ఏఏ కాలనీ సమీపంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోగా లారీ అదుపుతప్పి పంట పొలాల్లో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో లారీ క్లీనర్‌గా పనిచేస్తున్న చిత్తూరు జిల్లా పెద్దమన్నెం మండలం ఎల్లుట్లకు చెందిన బీ వెంకటచలపతి(22) లారీ కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ డ్రైవర్ సయ్యద్‌బాషాకు తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న వాహనచోదకులు గుర్తించి 108 వాహనానికి సమాచారం అందించారు. 108 సిబ్బంది తీవ్రంగా గాయపడిన సయ్యద్‌బాషాను ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు. పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి వెంకటచలపతి మృతదేహాన్ని నర్రవాడ పీహెచ్‌సీకి తరలించి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


మృతి చెందిన క్లీనర్ వెంకటచలపతి


గాయపడిన సయ్యద్‌బాషా

ప్యాసింజర్ రైల్లో చెన్నైవాసి అనుమానాస్పద మృతి


మృతి చెందిన దినేష్

గూడూరు: చెన్నై నుంచి గూడూరుకు బయలుదేరిన ప్యాసింజర్ రైల్లో మంగళవారం రాత్రి చెన్నైవాసి అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉండడాన్ని తోటి ప్రయాణికులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం అందజేశారు. రైల్వే పోలీసులు వివరాల మేరకు ... చెన్నై నుంచి గూడూరుకు మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు బయలుదేరిన ప్యాసింజర్ రైల్లోని ఓ బోగీలో ఓ వ్యక్తి మృతి చెంది ఉండడాన్ని ప్రయాణికులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం అందజేశారు. రాత్రి 9.30 గంటలకు ప్యాసింజర్ గూడూరుకు చేరుకోగా రైల్వే పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. ఐడీ కార్డు ఆధారంగా మృతుడు చెన్నైకు చెందిన ఎన్ దినేష్‌గా గుర్తించారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు.



మృతుడి వద్ద లభించిన ఐడీ కార్డు

నలుగురిపై నిర్భయ కేసు నమోదు

నాయుడుపేటటౌన్ : మద్యం మత్తులో సభ్య సమాజం తలదించుకునేలా మైనర్‌పై లైంగికదాడికి పాల్పడిన కన్నతండ్రి, అన్నతో పాటు మరో ఇద్దరిపై నిర్భయ కేసు నమోదు నమోదు చేసినట్లు సీఐ ఎం రత్తయ్య తెలిపారు. బుధవారం రాత్రి ఆయన పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మేనకూరుకు చెందిన జడల అంకయ్యకు ఓజిలి మండలం కుందాం గ్రామానికి చెందిన సుబ్బమ్మ అలియాస్ చందమాకులతో 20 ఏళ్ల క్రితం వివాహమైంది. ఏడేళ్ల క్రితం చిన్నపాటి మనస్పర్థలు తలెత్తడంతో ఇద్దరు విడిపోయారు. సుబ్బమ్మ కుమార్తెను తండ్రి వద్దే వదిలి, కుమారుడ్ని తీసుకుని పుట్టింటికి వచ్చేసింది. మేనకూరు దళిత కాలనీలో తండ్రి వద్ద ఉంటున్న కుమార్తె (13) వారం రోజుల క్రితం కుందాంలో ఉంటున్న తల్లి వద్దకు వచ్చి తనను రోజూ తండ్రి చిత్రహింసలకు గురిచేస్తున్నాడని మొరపెట్టుకుంది. మద్యం సేవించి తండ్రి, పెదనాన్న కొడుకు జడల విష్ణు, గ్రామానికి రామసుబ్బమ్మ మనమడైన బండి శీనుతో పాటు అక్క భర్త ఈగా శీను ఇంట్లో నిర్బంధించి లైంగికదాడికి పాల్పడుతున్నారని విన్నవించింది. దీంతో కూతురును తల్లి మంగళవారం ఓజిలి మండలం వజ్జవారిపాళెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకెళ్లి పరీక్షలు చేయించింది. వైద్యులు గర్భం దాల్చిందని, నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లాలని సూచించారు. దీంతో నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలలో వైద్యపరీక్షలు నిర్వహించిన వైద్యులు నాలుగు నెలల గర్భంగా నిర్ధారించడంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నిందితులపై నిర్భయకేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి


గుర్తుతెలియని మృతదేహం

నెల్లూరు సిటీ: రైల్లో నుంచి జారిపడి గాయపడిన గుర్తుతెలియని వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. రైల్వే పోలీసుల వివరాల మేరకు..నగరంలోని కరెంట్ ఆఫీసు సెంటర్ వద్ద గూడూరు నుంచి చెన్నై వైపు వెళ్లే రైలు నుంచి గుర్తుతెలియని వ్యక్తి(33) మంగళవారం జారిపడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. కాగా మృతుడు ఆకుపచ్చ రంగు చొక్కా, సిమెంట్ రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతుడి వద్ద ఎటువంటి ఆధారాలు లభించకపోవడంతో మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ వరలక్ష్మి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నలుగురు బెట్టింగ్ రాయుళ్ల అరెస్ట్

నెల్లూరు సిటీ: క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న నలుగురిని మూడో నగర పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు..నగరంలోని సంతపేటకు చెందిన ఎం జనార్దన్ తన ఇంట్లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నాడు. రంగనాయకులపేటకు చెందిన సయ్యద్ అహ్మద్, ఆదిత్యానగర్‌కు చెందిన ఆదినారాయణ, సంతపేటకు చెందిన సునీల్‌కుమార్ ఫోన్‌ల ద్వారా జనార్దన్ ఇంట్లో బెట్టింగ్ ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న ఎస్సై కె వెంకటేశ్వరరాజు తన సిబ్బందితో స్థావరంపై దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.4వేలు నగదు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టుకు హాజరుపరచగా రిమాండ్‌కు పంపింది.

కారు ఢీకొని హెచ్‌ఎంకు తీవ్ర గాయాలు

వెంకటాచలం: కారు అదుపుతప్పి మోటారుసైకిల్‌ను ఢీకొనడంతో ప్రధానోపాధ్యాయుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన సర్వేపల్లి క్రాస్‌రోడ్డు వద్ద బుధవారం చోటు చేసుకుంది. వివరాలు..నెల్లూరుకు చెందిన జీవీ శేషయ్య కసుమూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపోధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. రోజూలాగే నెల్లూరు నుంచి కసుమూరు వెళ్లేందుకు మోటారు సైకిల్‌పై బయలుదేరాడు. సర్వేపల్లి క్రాస్‌రోడ్డు వద్దకు చేరుకోగానే గూడూరు నుంచి నెల్లూరు వైపు వెళుతున్న కారు టైర్ పంక్చర్ కావడంతో అదుపుతప్పి మోటారు బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ప్రధానోపాధ్యాయుడు తీవ్రంగా గాయపడగా స్థానికులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం నెల్లూరు తరలించారు. వెంకటాచలం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పూజాపత్రం



పంచభూతాలను, ప్రకృతిని ఆరాధించడం భారతీయ సంస్కృతి గొప్పతనం. హిందూ ఆరాధనలు, పండగలకు ప్రపంచంలోనే ప్రత్యేక స్థానం ఉంది. ప్రకృతిని కాపాడుకుంటూ జీవించడమే సంస్కృతి అని సంప్రదాయాలు చెబుతున్నాయి. ప్రతి పూజ, ఆధ్యాత్మిక కార్యక్రమం వెనుక శాస్త్ర విజ్ఞానం దాగుందనే విషయాన్ని శాస్త్రవేత్తలు సైతం స్పష్టం చేస్తున్నారు. వినాయక చవితి పూజలోనూ ఇలాంటి అంశాలే ఉన్నాయి. ప్రకృతిని ఉపయోగించుకుంటూ దానిని పరిరక్షించాలని చాటే అతి పెద్ద పండగలలో గణపతి చతుర్థి ఒకటి. గోరంత పత్రికి కొండంత వరాలు గుప్పిస్తాడు గణేషుడు. చవితికి వినాయకుడిని ఏకవింశతి (21) పత్రాలతో పూజించడం సంప్రదాయం. ప్రకృతి వనరులను మానవ ఆరోగ్యానికి ఉపయోగించుకోవడంతో పాటు వాటిని దైవ సమానంగా చూసుకోవాలని పత్రి పూజ స్పష్టం చేస్తోంది. ప్రతి పత్రంలోనూ ఎన్నో ఔషధ గుణాలున్నాయి. వీటిని నిమజ్జనం సమయంలో నదులు, కాలువల్లో విడిచి పెట్టడం ద్వారా వాటిలోని ఔషధ గుణాలు నీటిని శుభ్రం చేస్తాయన్నది పత్రి పూజ అంతరార్థం. వినాయకుడికి సమర్పించే 21 రకాల పత్రి.. వాటి విశిష్టత.. ఆ సందర్భంలో పఠించాల్సిన మంత్రాలు మీ కోసం.

ఓం సముఖాయ నమః
మాచీపత్రం పూజయామి

1



మాచీ పత్రం : తెలుగులో దీనిని మాచ పత్రి అంటారు. చామంతి జాతికి చెందిన ఈ ఆకులు సువాసన వెదజల్లుతాయి. ఇవి దద్దుర్లు, తలనొప్పి, వాత నొప్పులు, కంటి సంబంధ, చర్మ సంబంధ వ్యాధులను తగ్గిస్తాయి.

ఓం గణాధిపాయనమః
బృహతీ పత్రం పూజయామి

2



బృహతీ పత్రం : దీనిని ములక, వాకుడాకు అంటారు. ఇవి వంగ ఆకుల మాదిరి, తెల్లని చారలుండే గుండ్రని పండ్లతో ఉంటాయి. ఇది దగ్గు, జలుబు, జ్వరం, అజీర్ణం, మూత్ర, నేత్ర వ్యాధులను నయం చేస్తుంది. దంత ధావనానికి కూడా ఉపయోగిస్తారు.

ఓం ఉమాపుత్రాయ నమః
బిల్వ పత్రం పూజయామి

3



బిల్వ పత్రం : బిల్వ పత్రం అంటే మారేడు ఆకు. మూడు ఆకులుగా, ఒక ఆకుగా కూడా లభ్యమవుతాయి. ఇవి శివుడికి ఇష్టమైనవి. మహాలక్ష్మికి కూడా ఇష్టమైనవని చెబుతారు. ఇది జిగట విరేచనాలు, జ్వరం, మధుమేహం, కామెర్లు, నేత్ర వ్యాధులు, శరీర దుర్గంధాన్ని తగ్గిస్తుంది.

ఓం గజాననాయ నమః
దూర్వాయుగ్మం పూజయామి

4



దూర్వా యుగ్మం : దూర్వా యుగ్మం అంటే గరిక. ఇందులో తెల్ల గరిక, నల్ల గరిక అనే రకాలున్నాయి. ఇది వినాయకుడికి అత్యంత ప్రీతిపాత్రమైనది. చర్మ వ్యాధులు, దద్దుర్లు, మూత్రంలో మంట, ముక్కు, ఉదర సంబంధ వ్యాధులు, అర్శ మొలలను నివారిస్తుంది.

ఓం హరసూనవే నమః
దత్తూర పత్రం పూజయామి

5



దత్తూర పత్రం : దత్తూర అంటే ఉమ్మెత్త మొక్క. ఇది సెగ గడ్డలు, స్తనవాపు, చర్మ, శ్వాసకోశ వ్యాధులు, పేను కొరుకుడు, నొప్పులు, రుతు వ్యాధుల నివారణకు ఉపయోగపడుతుంది. ఇది విషం కాబట్టి జాగ్రత్తగా వాడుకోవాలి.

ఓం లంబోదరాయ నమః
బదరీ పత్రం పూజయామి

6



బదరీ పత్రం : బదరీ పత్రం అంటే రేగు ఆకు. ఇందులో రేగు, జిట్రేగు, గంగరేగు అనే మూడు రకాలున్నాయి. జీర్ణకోశ, రక్త సంబంధ వ్యాధులు, చిన్న పిల్లలకు వచ్చే వ్యాధుల నివారణకు ఉపయోగపడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తుంది.

ఓం గుహాగ్రజాయనమః
అపామార్గ పత్రం పూజయామి

7



అపామార్గ పత్రం : తెలుగులో ఉత్తరేణి అంటారు. గింజలు సన్నటి ముళ్లను కలిగి ఉంటాయి. ఇది దంత ధావనానికి, పిప్పి పన్ను, చెవిపోటు, రక్తం కారటం, అర్శమొలలు, ఆణెలు, గడ్డలు, అతి ఆకలి, జ్వరం, మూత్ర పిండాలలో రాళ్లను నివారించడానికి ఉపయోగపడుతుంది.

ఓం గజకర్ణాయనమః
తులసీ పత్రం పూజయామి

8



తులసీ పత్రం : హిందువులు దేవతార్చనలో వీటిని విధిగా వాడతారు. ఇది దగ్గు, జలుబు, జ్వరం, చెవిపోటు, పన్ను నొప్పి, తుమ్ములు, చుండ్రు, అతిసారం, గాయాలను తగ్గిస్తుంది. ముఖ సౌందర్యం, వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుంది.

ఓం ఏకదంతాయ నమః
చూత పత్రం పూజయామి

9



చూత పత్రం : అంటే మామిడి ఆకు. ఈ ఆకులకు శుభకార్యాల్లో విశిష్ట స్థానం ఉంది. వీటిని వాడని హైందవ గృహాలు ఎక్కడా ఉండవు. ఇది రక్త విరేచనాలు, చర్మ వ్యాధులు, ఇంట్లోని క్రిమికీటకాల నివారణకు ఉపయోగపడుతుంది.

ఓం వికటాయ నమః
కరవీర పత్రం పూజయామి

10



కరవీర పత్రం : దీనినే గన్నేరు అంటారు. దీని పువ్వులు తెలుపు, పసుపు, ఎరుపు రంగుల్లో ఉంటాయి. ఈ పువ్వులకు పూజల్లో విశిష్ట స్థానం ఉంది. ఇది కణుతులు, తేలు కాట్లు, విషకీటకాల కాట్లు, దురద, కంటి సంబంధ, చర్మ సంబంధ వ్యాధులను తగ్గిస్తుంది.

ఓం భిన్నదంతాయ నమః
విష్ణుక్రాంత పత్రం పూజయామి

11



విష్ణుక్రాంత పత్రం : ఇది నీలం, తెలుపు పువ్వులుండే చిన్న మొక్క. నీలం రంగు పువ్వులుండే మొక్కను విష్ణుక్రాంత అని పిలుస్తారు. ఇది జ్వరం, కఫం, పడిశం, దగ్గు, ఉబ్బసం వంటి వ్యాధులను తగ్గించడానికి, జ్ఞాపక శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడుతుంది.

ఆ

ఓం వట
దాడిమీ
దాడిమీ పత్ర
మొక్క. శక్తి
ఫల నైవేద్య
విరేచనాలు,
ముక్కు నుం
గొంతు నొ

ఓం సర్వే
దేవదార
దేవదారు ప
ఇష్టమైన ఆ
చెక్కే విగ్రహ
ఇది అజీర్తి,
వ్యాధులు,

ఓం పాల
మరువక
మరువక ప
మరువం అ
సువాసన వె
జీర్ణశక్తిని పె
చర్మ వ్యాధు

ఓం హేర
సింధువా
పూజయ
సింధువార
అంటారు.
ప్పులు, గా
మూర్ఛ వ్యా

ఓం శూ
జాజీ ప
జాజి పత్రం
బడే మల్లి
నుంచి సుగ
నొప్పులు,
వ్యాధులు,
వ్యాధులను

ఓం సుర
గండకీ ప
గండకీ పత్ర
కాంచనం అ
పొట్ట సంబ
లను నివారి
ఆహారంగా

ారోగ్యహితం

...వే నమః
...పత్రం పూజయామి



...తం : దాడిమీ అంటే దానిమ్మ ...స్వరూపిణి అంబకు దాడిమీ ...ం ఎంతో ఇష్టం. అతిసారం, ... దగ్గు, కామెర్లు, అర్శమొలలు, ...చి రక్తం కారటం, కండ్ల కలకలు, ...్పు, చర్మవ్యాధుల్ని తగ్గిస్తుంది.

...శ్వరాయ నమ :
...ు పత్రం పూజయామి



...త్రం : దేవతలకు అత్యంత ...కు దేవదారు. దీని మానుతో ...లకు సహజత్వం ఉంటుంది. ... పొట్ట సంబంధ వ్యాధులు, చర్మ ...కంటి వ్యాధులను తగ్గిస్తుంది.

...చంద్రాయ నమ :
...క పత్రం పూజయామి



...త్రం : వీటిని ధవనం, ...ంటారు. ఆకులు ఎండినా ...దజల్లటం దీని ప్రత్యేకత. ...ంపొందిస్తుంది. జుట్టు రాలటం, ...లను తగ్గిస్తుంది.

...ంభాయ నమః
...ార పత్రం
...ామి



...పత్రం : వీటినే వావిలి ...ఇవి జ్వరం, తలనొప్పి, కీళ్లనొ...యాలు, చెవిపోటు, చర్మ వ్యాధులు, ...్యధి, ప్రసవం అనంతరం వచ్చే ఇబ్బందులను తగ్గిస్తాయి.

...ర్పకర్ణాయ నమః
...త్రం పూజయామి



... : ఇది సన్న జాజిగా పిలవ...జాతి మొక్క. వీటి పువ్వుల ...ంధ తైలం తీస్తారు. వాత ...జీర్ణాశయ వ్యాధులు, మలాశయ ...నోటిపూత, దుర్వాసన, కామెర్లు, చర్మ ... తగ్గిస్తుంది.

...ాగ్రజాయ నమః
...పత్రం పూజయామి



...ం : దీనిని లతా దూర్వా, దేవ...ంటారు. మూర్ఛ, కఫం, ...ంధ వ్యాధులు, నులి పురుగు...స్తుంది. దీని ఆకులను ...కూడా వినియోగిస్తారు.

ఓం ఇభవక్త్రాయ నమః
శమీ పత్రం పూజయామి



శమీ పత్రం : జమ్మి చెట్టు ఆకులనే శమీ పత్రాలంటారు. ఇది కఫం, మూలవ్యాధి, కుష్టు వ్యాధి, అతిసారం, దంత వ్యాధులను నివారించేందుకు ఉపయోగపడుతుంది.

ఓం వినాయకాయ నమః
అశ్వత్థ పత్రం పూజయామి



అశ్వత్థ పత్రం : రావి ఆకులను అశ్వత్థ పత్రాలంటారు. ఇవి మల బద్ధకం, కామెర్లు, వాంతులు, మూత్ర వ్యాధులు, జ్వరాలు, నోటిపూత, చర్మ వ్యాధులను నివారిస్తాయి. జీర్ణశక్తిని, జ్ఞాపక శక్తిని పెంపొందిస్తాయి.

ఓం సురసేవితాయ నమః
అర్జున పత్రం పూజయామి



అర్జున పత్రం : తెల్ల మద్దిచెట్టు ఆకులను అర్జున పత్రాలంటారు. ఇవి మర్రి ఆకులను పోలి ఉంటాయి. ఇది అడవులలో పెరిగే పెద్ద వృక్షం. చర్మ వ్యాధులు, కీళ్ల నొప్పులు, మలాశయ దోషాలు, గుండె జబ్బుల నివారణకు బాగా పనిచేస్తుంది.

ఓం కపిలాయనమః
అర్కపత్రం పూజయామి



అర్క పత్రం : జిల్లేడు ఆకులను అర్క పత్రాలంటారు. శివుడికి ప్రీతిపాత్రమైనవి. ఇవి చర్మ వ్యాధులు, సెగ గడ్డలు, కీళ్ల నొప్పులు, చెవిపోటు, కోరింత దగ్గు, దంతశూరి, విరేచనాలు, తిమ్మిర్లు, బోధకాలు, వ్రణాలను తగ్గిస్తాయి.





SAKSHI MEDIA GROUP
www.sakshi.com

ఆదిశంకర విద్యాసంస్థలు
గూడూరు, నెల్లూరు

సెల్ఫీ విత్ గణేశ

వినాయక చవితి వచ్చేస్తోంది. ఊరూవాడా ఉత్సవాల సందడి మొదలు కాబోతోంది. ఈ తరుణంలో మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. మీరూ పర్యావరణ హితులైతే.. మీ ఇల్లు, అపార్ట్‌మెంట్ లేదా కాలనీలో మీరు నెలకొల్పిన మట్టి వినాయక విగ్రహంతో సెల్ఫీ తీసుకుని పంపించండి. 'సాక్షి' దినపత్రిక, ఆదిశంకర విద్యా సంస్థలు అందించే బహుమతిని గెలుచుకోండి. మీరు చేయాల్సిందల్లా మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసుకుని 97054 44572 నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించడమే. మీ చిరునామా, మొబైల్ నంబర్ తప్పనిసరిగా తెలియజేయండి. ఎంపిక చేసిన సెల్ఫీలను 'సాక్షి' ప్రచురిస్తుంది. ఉత్సవాలు ముగిసిన తరువాత మీ అందరి పేర్లను లక్కీ డిప్‌లో ఉంచి డ్రా తీస్తాం. విజేతలకు బహుమతులు అందజేస్తాం.

ఇంకెందుకు ఆలస్యం...
పర్యావరణానికి 'మట్టి' మేలు తలపెట్టండి

సెల్ఫీ విత్ గణేశ

మట్టి గణపయ్యా.. ఇంటికి పదవయ్యా



హాయ్.. ఫ్రెండ్స్. 'సాక్షి' పిలుపు అందుకుని మా ఇంట్లో వినాయక చవితి పూజకు మట్టి ప్రతిమను కొన్నాను. పర్యావరణ పరిరక్షణ కోసం నేను సైతం ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసే బొమ్మలకు దూరంగా ఉన్నాను. మీరూ.. ఈ యజ్ఞంలో పాలుపంచుకోండి. మట్టి ప్రతిమను పూజించండి. ఆ ప్రతిమతో మీ ఫొటో తీసుకుని 'సెల్ఫీ విత్ గణేశ'కు పంపించండి.

– సాయిశిరీష, మొలగనూరు, వాకాడు మండలం


కరక్కాయ గణపతి

నెల్లూరు నగరంలోని పొగతోటకు చెందిన కళాకారుడు తిరుమలశెట్టి చంద్ర ఔషధ గుణాలు కలిగిన కరక్కాయతో ఏకదంతుడి రూపాన్ని తీర్చిదిద్దారు. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా కరక్కాయలు, మట్టి ప్రతిమతో వినాయకుని తీర్చిదిద్దినట్టు ఆయన తెలిపారు.

– నెల్లూరు(బృందావనం)



తిరుమలశెట్టి చంద్ర (కళాకారుడు)



కరక్కాయతో తీర్చిదిద్దిన బంకమట్టి గణపతి,

కాల్ డేటాపై గురి

▶ మొదటి పేజీ తరువాయి

క్రికెట్ బెట్టింగ్ రాకెట్ వ్యవహారంలో ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. రాజకీయ పార్టీల నేతలు సైతం ఇందులో జోక్యం చేసుకున్నారనే ఆరోపణలపై పోలీస్ యంత్రాంగం దృష్టి సారించింది. ఈ మొత్తం ఎపిసోడ్‌లో 230 మంది బుకీలు, పంటర్లను అరెస్ట్ చేశారు. నెల్లూరు సిటీ, గూడూరు డీఎస్పీలు, నగరంలో ఇద్దరు సీఐలను బెట్టింగ్ ముడుపులు ఆరోపణలతో వీఆర్‌కు పంపారు. మొదట బుకీల అరెస్ట్ పర్వం నిర్వహించగా మలివిడతలో పోలీసులపై చర్య తీసుకున్నారు. చివరగా రాజకీయ పార్టీ నేతలపై దృష్టి సారించారు. ఈ క్రమంలో ఇప్పటికే టీడీపీ నేతలకు ముఖ్య అనుచరులైన ఆరుగుర్ని అరెస్ట్ చేశారు. వీరిని విచారించిన పోలీసులు ముఖ్యనేతలతో వారికున్న అనుబంధం, ఇతర విషయాలపై వివరాలను సేకరించారు. అయితే అధికార పార్టీ నేతలకు నోటీసులిచ్చి చర్యలు తీసుకుంటారా లేక రాజకీయ ఒత్తిడితో మౌనం వహిస్తారా అనేది చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఎస్పీ ట్రాక్ రికార్డుపైనా చర్చ సాగుతోంది. ఆరేళ్ల కాలంలో ఆయన ఎనిమిదిసార్లు బదిలీ అయ్యారు. ముక్కుసూటిగా వెళ్లే అధికారిగా పేరుంది. పార్టీలకు అతీతంగా సీరియస్‌గా పనిచేస్తారనే బలమైన ముద్ర ఉంది. ఈ తరుణంలో ఎస్పీ అధికార పార్టీ నేతలను విచారణకు పిలుస్తారా లేక నోటీసులు ఇచ్చి సరిపెడతారా అన్న చర్చ కొనసాగుతోంది.

మరోవైపు కృష్ణసింగ్ కాల్‌డేటాపైనా చర్చ నడుస్తోంది. గత నెలలో కృష్ణసింగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని దాదాపు 15 రోజుల పాటు విచారించి ఈ నెల 3వ తేదీన అరెస్ట్ చేశారు. అరెస్ట్‌కు ముందే అతని నుంచి పూర్తిస్థాయి సమాచారం సేకరించారు. అతనితో లింకులున్న రాజకీయ నేతలు, ఆర్థిక లావాదేవీలు, పంటర్లు, అనుకూలంగా పనిచేసే బుకీల ఇలా అన్ని అంశాలు సేకరించారు. అయితే, ప్రస్తుతం కృష్ణసింగ్ కాల్‌డేటా రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. మంత్రులు మొదలుకొని ఎమ్మెల్సీల వరకు అందరికీ కృష్ణసింగ్‌తో పరిచయాలు ఉన్నాయి. కడప జిల్లాకు చెందిన అధికార పార్టీ ఎమ్మెల్సీ బెంగళూరులో కృష్ణసింగ్‌తో వ్యాపార భాగస్వామిగా ఉన్నారు. కృష్ణా, కడప, నెల్లూరు జిల్లాల అధికార పార్టీ నేతలతోనూ సన్నిహిత సంబంధాలు కృష్ణసింగ్‌కు ఉన్నాయి. ఇదిలావుంటే ఈనెల 3వ తేదీన కృష్ణసింగ్‌ను అరెస్ట్ చేసిన క్రమంలో అతని ఫోన్‌ను సీజ్ చేశారు. ఇక మిగిలిన బుకీల డేటాపైనా విచారణ పూర్తయింది. ఇప్పటికే అరెస్ట్ అయిన బ్రహ్మానాయుడు, కొండూరు అనిల్, గుర్రం వెంకటేశ్వరరావు, గోళ్ల అరుణ్, తుంగా ఇందుధర్‌రెడ్డి, పొదలకూరు శ్యాంప్రసాద్, షంషీర్ తదితర కీలక బుకీలకు అధికార పార్టీ నేతలతో పరిచయాలతోపాటు ఆర్థిక లావాదేవీలు కూడా ఉన్నాయి. టీడీపీ నేతల భారీ ఆర్థిక అవసరాలను కూడా బుకీలే తీర్చారు. దీనిపైనా చర్చ సాగుతోంది. ఇక నెల రోజులుగా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ముఖ్యఅనుచరుడు, మాజీ కౌన్సిలర్ దువ్వూరు శరత్‌చంద్ర పరారీలోనే ఉన్నాడు.

టార్గెట్ వైఎస్సార్ సీపీనా.. బెట్టింగులా!

▶ మొదటి పేజీ తరువాయి

రాఘవేంద్రరెడ్డి, పార్టీ గూడూరు నియోజకవర్గ సమన్వయ కర్త మేరిగ మురళీధర్‌తో కలిసి బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మొదట్లో బెట్టింగ్‌పై ఉక్కుపాదం మోపుతుంటే అందరం సంతోషించామని, అయితే టీడీపీ పెద్దల నుంచి వచ్చిన ఆదేశాలతో తమ వారిని వేధింపులకు గురిచేయడం సరికాదని హితవు పలికారు. ఇటీవల అనేక హత్య కేసుల్లో ఉరిశిక్ష పడ్డ వెంకటేశ్వర్లు సీఎం చంద్రబాబుకు సన్నిహితుడని పత్రికల్లో ఫొటోలతో కథనాలు వచ్చాయని, దీనికి సంబంధించి చంద్రబాబును కూడా విచారిస్తారా అని ప్రశ్నించారు. ధైర్యం ఉంటే అధికార పార్టీలో ఎంత మంది బుకీలు ఉన్నారు.. వారికి ఎవరి అండ ఉందనే విషయాలను బయటపెట్టి నోటీసులిచ్చి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నిజంగా తప్పు చేసి ఉంటే ఎవరినైనా శిక్షించాలని, అలా కాకుండా అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, నాయకులను వది లేసి ప్రతిపక్ష పార్టీ వారిపై బురదజల్లే యత్నంచేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ప్రధాన బుకీల్లో ఒకరు ఇతర దేశాలకు పారిపోవడానికి టీడీపీ నేతలు, మంత్రులు సహకరించలేదా అని ప్రశ్నించారు. సదరు వ్యక్తి ఇంటివద్ద మంత్రి సోమిరెడ్డి భారీ ఫ్లెక్సీ ఉందన్నారు. ఇటీవల కావలిలో ఒక బుకీ ఏర్పాటు చేసిన విందులో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్న విషయాన్ని గుర్తుచేశారు.

ఫోన్ రికార్డులు బయటపెట్టాలి

ఐదుగురు ప్రధాన బుకీలు టీడీపీకి చెందిన వారనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ చెప్పారు. ఏడాదిగా కృష్ణసింగ్‌తో మాట్లాడిన ఫోన్ రికార్డులను బయపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రధాన బుకీలను వదిలేసి పంటర్లను వేధించడం సరికాదన్నారు. జిల్లాలో వైఎస్సార్ సీపీ బలంగా ఉందనే కారణంతోనే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

క్షోభకు గురి చేస్తున్నారు

ఏ తప్పూ చేయని తమకు నోటీసులిచ్చి విచారించడం మానసిక క్షోభకు గురి చేస్తోందని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

బెట్టింగ్‌లో ఎమ్మెల్యేల పాత్ర లేదని ఈ నెల 3, 14,18తేదీలో ఎస్పీ చెప్పారని,ఇప్పుడు నోటీసులిచ్చి ఎందుకు విచారణ చేస్తున్నారని ప్రశ్నించారు. తన బ్యాంక్ ఖాతాతో పాటు కుటుంబసభ్యుల ఖాతాలను బహిర్గతం చేస్తానని చెప్పారు.

ఆ భూములు మావి..

- తోచాంలో 23 ఏళ్ల క్రితం పట్టాలిచ్చిన రెవెన్యూ అధికారులు
- అవే భూములను తీసుకునే ప్రయత్నం చేస్తున్న అటవీ అధికారులు
- ఆత్మహత్యలే శరణ్యమంటున్న 70 మంది పేద రైతులు


వారంతా నిరుపేదలు. 23 ఏళ్ల క్రితం ప్రభుత్వం వారికి పట్టాలు మంజూరుచేసింది. దీంతో అప్పులు చేసి ఆభూముల్లో నిమ్మ సాగుచేపట్టారు. ఈ సమయంలో అటవీ అధికారులు ఆ భూములు తమవంటూ రంగప్రవేశం చేశారు. సర్వే చేసి భూములు స్వాధీనం చేసుకునే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. దీంతో పేదలు ఏం చేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారు.


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న తోచాం రైతులు (ఫైల్)

సైదాపురం(వెంకటగిరి) : మండలంలోని తోచాం గ్రామంలో సర్వే నంబర్ 41పీలో సుమారు 110 ఎకరాలు భూమిని 1994 నుంచి 96 వరకు సుమారు 70 మంది నిరుపేద రైతులకు ప్రభుత్వం పట్టాలను మంజూరుచేశారు. వాటికి పాసుపుస్తకాలను కూడా జారీచేశారు. అప్పటి నుంచి రైతులు అప్పులు తెచ్చి భూమిని సాగులోకి తీసుకోచ్చారు. మూడేళ్ల క్రితం ఆభూములు తమవంటూ అటవీ శాఖాధికారులు రంగప్రవేశం చేశారు. భూముల స్వాధీనానికి సర్వే చేపట్టారు. దీనిని రైతులు అడ్డగించినా ప్రయోజనం లేకుండాపోయింది. భూములు అప్పగించకపోతే రైతులపై కేసులు నమోదుచేస్తామని చెప్పారు. ఈ అంశం అప్పటినుంచి పరిష్కారం కాలేదు.

త్వరలోనే..

భూముల విషయమై మూడేళ్లుగా రైతులు అధికారుల చుట్టూ తిరిగినా ఎవరూ స్పందించలేదు. తాజాగా వారంరోజుల నుంచి పేదలు సాగు చేసుకుంటున్న భూములను అటవీ అధికారులు సర్వేలు చేస్తూ బౌండరీలు కూడా వేస్తున్నారు. త్వరలోనే భూములు అటవీ అధీనంలోకి తీసుకునే ప్రయత్నాలు చేస్తుంటంతో తమకు న్యాయం చేయాలంటూ రైతులు రెవెన్యూ అధికారులను ఆశ్రయిస్తున్నారు. వారు కూడా భూములు అటవీ అధికారులవేనని చెబుతుండటం గమనార్హం. తమకు ప్రత్యామ్నాయం చూపకపోతే ఆత్మహత్యలే శరణ్యమని అన్నదాతలు చెబుతున్నారు. తోచాం గ్రామ పంచాయతీ పరిధిలోని మునగపాడు గ్రామంలో సర్వే నంబర్ 6లో సుమారు 285 ఎకరాల మేతపొరంబోకు పొలం ఉంది. ఆభూమిని అటవీ అధికారులకు అప్పగించి తాము సాగు చేసుకుంటున్న భూముల జోలికి రాకుండా చూడాలని ఉన్నతాధికారులను కోరుతున్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పట్టాదారు పాసు పుస్తకం
పట్టా నెం. 127
వ్యవసాయదారు పేరు, తండ్రి/భర్త పేరు, చిరునామా :
పెద్దలు కులం/పెద్దలు తెగ లేదా వెనుకబడిన తరగతికి చెంది ఉన్నారా : SC
భూములు ఉన్న గ్రామం పేరు :
రెవిన్యూ మండలం :
రెవిన్యూ డివిజను :
జిల్లా : నెల్లూరు
తాలి నమోదు చేసిన తేది :

రెవెన్యూ అధికారులు జారీచేసిన పట్టాదారు పాసుపుస్తకం

న్యాయం చేయండి



మాకు ప్రభుత్వం పట్టాలిచ్చి 23 ఏళ్లయింది. అప్పటి నుంచి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. ఇప్పుడు అధికారులు భూముల తమవని చెబుతున్నారు. రెవెన్యూ అధికారులు పట్టాలిచ్చిన భూములను ఒక్కసారిగా అటవీ అధికారులు మావనడం ఏంటి? న్యాయం చేయాలి.
– రాజమ్మ, తోచాం గ్రామం

అధికారులు స్పందించాలి



రెవెన్యూ అధికారులు అధికారికంగా పట్టాలు ఇచ్చిన భూములు నేడు అటవీ అధికారులు తమవని చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పేద రైతులకు న్యాయం చేయాలి.
– రమణయ్య, తోచాం సర్పంచ్

దర్గాకు నూతన ఎగ్జిక్యూటివ్ అధికారి

- వక్ఫ్‌బోర్డు రాష్ట్ర సీఈఓ అబ్దుల్ ఖదీర్



ఆత్మకూరురూరల్ : జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏఎస్‌పేట శ్రీ ఖాజానాయబ్ రసూల్ దర్గాకు రెగ్యులర్‌గా ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ అధికారిని నియమించినట్లు వక్ఫ్ బోర్డు రాష్ట్ర సీఈఓ అబ్దుల్ ఖదీర్ తెలిపారు. బుధవారం ఆయన హైదరాబాద్ నుంచి ఫోన్‌లో మాట్లాడారు. బోర్డు ఆధీనంలో ఉన్న ఖాజానాయబ్ రసూల్ దర్గాలో నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టాలన్నా, హుండీలు లెక్కించాలన్నా తప్పనిసరిగా బోర్డు అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. సోమ, మంగళవారాల్లో స్థానిక దర్గా ముతవళి వక్ఫ్‌బోర్డు అధికారి నియామకాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేయడంతో బోర్డు సీనియర్ న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. దీంతో ముతవళి దాఖలు చేసిన రెండు కేసులను హైకోర్టు కొట్టివేసినట్లు సీఈఓ తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు బోర్డు ఆధీనంలో ఉన్న దర్గాల్లో ఇటీవల హుండీల లెక్కింపు, వ్యాపార గదులను అద్దెలకు ఇవ్వడం అధికారులకే తెలియకుండా జరిగాయన్నారు. ఈ నేపథ్యంలో నెల్లూరు జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ హుస్సేన్ ఎగ్జిక్యూటివ్ అధికారిగా కొనసాగుతారని తెలిపారు. దర్గా సందర్శన కోసం వస్తున్న మహిళా భక్తులకు రక్షణ కల్పించేలా బోర్డు అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు.

మార్కెట్లోకి సెడాన్ వెర్నా విడుదల



నెల్లూరు(టౌన్) : హ్యుండాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ మధ్య శ్రేణి వాహనం సెడాన్ వెర్నాను బుధవారం నెల్లూరు మార్కెట్‌లోకి విడుదల చేశారు. నగరంలోని అయ్యప్పగుడి సమీపంలోని హ్యుండాయ్ షోరూంలో ఎస్‌బీఐ ఏజీఎం ఆదినారాయణ, నాగవేణిల చేతుల మీదుగా వాహనాన్ని ప్రారంభించారు. షోరూం ప్రతినిధులు మాట్లాడుతూ కారు ఆరురకాల మోడల్స్, ఏడు రంగుల్లో పెట్రోలు, డీజిల్ వేరియంట్లలో లభిస్తుందని చెప్పారు. బిజినెస్ హెడ్ సత్య, మేనేజర్స్ సురేంద్ర, శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.

భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు

నెల్లూరు(లీగల్) : భార్యపై అనుమానం పెంచుకుని హత్య చేశాడని నమోదైన కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడు గాదిమేరి రాఘవయ్యకు జీవిత ఖైదుతోపాటు రూ.1,000లు జరిమానా విధిస్తూ మూడో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీదేవి బుధవారం తీర్పుచెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. నెల్లూరు జిల్లా విడవలూరు మండలం రామతీర్థం గ్రామానికి చెందిన గాదిమేరి రాఘవయ్యకు అదే గ్రామానికి చెందిన విజయమ్మతో 1993లో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. కాపురం కొంతకాలం సజావుగా సాగింది. అనంతరం రాఘవయ్య అనుమానంతో తరచూ భార్యతో గొడవపడి కొడుతుండేవాడు. పెద్దలు నచ్చజెప్పినా అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. ఈ క్రమంలో భార్యను అంతమొందించాలని నిర్ణయించుకున్నాడు. 16-07-2013న మధ్యాహ్నం 3.45 గంటల సమయంలో విజయమ్మ ఇంటి ముందు మంచంపై నిద్రిస్తుండగా బయట నుంచి ఇంటికి వచ్చిన రాఘవయ్య ఇదే అదునుగా భావించి గొడ్డలిని తీసుకుని భార్య తల వెనుక భాగంలో నరికాడు. దీంతో తీవ్ర రక్త గాయమై ఆమె స్పృహ తప్పి పడిపోయింది. బాధితురాలిని చికిత్స నిమిత్తం నెల్లూరులోని ఆస్పత్రికి తరలించారు. డాక్టర్ల సలహా మేరకు మెరుగైన చికిత్సకోసం మరుసటి రోజు చెన్నైకు తీసుకెళ్తుండగా మార్గమధ్యలో విజయమ్మ మృతిచెందింది. విజయమ్మ తండ్రి నాటారు చిన్నగోవింద్ ఫిర్యాదు మేరకు విడవలూరు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు అనంతరం నిందితుడిపై కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువుకావడంతో పైమేరకు శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపీ ఈదూరు భాస్కరయ్య కేసు వాదించారు.

నిబంధనలు అతిక్రమించవద్దు

- సేఫ్టీ కమిటీ తప్పనిసరి
- చవితి ఉత్సవాల కమిటీ సభ్యులతో ఏఎస్పీ శరత్‌బాబు


మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ శరత్‌బాబు

నెల్లూరు సిటీ : ఈనెల 25వ తేదీన వినాయకుడి విగ్రహాలు పెట్టి ఉత్సవాలు నిర్వహించే కమిటీలు నిబంధనలు అతిక్రమించవద్దని, నిమజ్జనం వరకు పోలీసుల సూచనలు పాటించాలని జిల్లా అడిషనల్ ఎస్పీ శరత్ బాబు అన్నారు. నెల్లూరులోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్‌హాల్‌లో బుధవారం వివిధ ప్రాంతాల్లోని కమిటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. శరత్‌బాబు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు చవతి ఉత్సవాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగాయన్నారు. ప్రమాదాల నివారణకు ముగ్గురితో కూడిన సేఫ్టీ కమిటీ ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. విగ్రహాలు ఏర్పాటు కోసం రోడ్లు మూసివేయాల్సివస్తే స్థానిక పోలీసు స్టేషన్ నుంచి అనుమతులు పొందాలన్నారు. ఖాళీ స్థలాల్లో విగ్రహాలు పెట్టడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు ఉండవని సలహా ఇచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాల ముసుగులో అసభ్యకర నృత్యాలు నిర్వహిస్తే కమిటీ సభ్యులపై కేసులు తప్పవని హెచ్చరించారు. భారీ శబ్దంతో మైక్ సెట్లు ఏర్పాటుచేసి ప్రజలను ఇబ్బంది పెట్టొద్దన్నారు. బాణసంచా కాల్చేందుకు అనుమతులు ఇవ్వడం లేదన్నారు. సమావేశంలో నగర ఇన్‌చార్జి డీఎస్పీ బాలసుందరరావు, సౌత్ ట్రాఫిక్ డీఎస్పీ ఎన్.రామారావు, సీఐలు సుధాకర్‌రెడ్డి, పాపారావు పాల్గొన్నారు.

జెడ్పీలో ఆంధ్రకేసరికి నివాళి



నెల్లూరు(క్రైమ్) : స్థానిక దర్గామిట్ట జెడ్పీ కార్యాలయంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జెడ్పీ ఇన్చార్జి సీఈఓ వసుమతి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

నెల్లూరు (వేదాయపాళెం) : నగరంలోని నెల్లూరు ఆర్డీఓ, తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో బుధవారం స్వాతంత్ర్య సమరయోధుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులుకు అధికారులు ఘన నివాళులర్పించారు. ఆర్డీఓ కె.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏఓ వరకుమార్, సిబ్బంది పలువురు అధికారులు ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేశారు. తహసీల్దార్ ఎం.నరసింహులు, డిప్యూటీ తహసీల్దార్ మనోహర్, వీఆర్ఓలు, కార్యాలయ సిబ్బంది నివాళులర్పించారు. ఎంపీడీఓ వసుమతి, కార్యాలయ అధికారులు, సిబ్బంది, పలు పార్టీల ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు.

రుణాల కోసం మధ్యవర్తులను ఆశ్రయించవద్దు

నెల్లూరు (పొగతోట) : సంక్షేమ రుణాల మంజూరులో అభ్యర్థులు మధ్యవర్తులను ఆశ్రయించవద్దని నగర మేయర్ అజీజ్ అన్నారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో సంక్షేమ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులతో మేయర్ మాట్లాడారు. అభ్యర్థుల ఇంటర్వ్యూ ప్రక్రియ మేయర్ పరిశీలించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, కాపు, ముస్లిం అన్ని వర్గాలకు కలిపి 3,192 మందికి రుణాలు మంజూరు చేయనున్నామన్నారు. 13,799 మంది అభ్యర్థులు రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి ప్రతి రెండు రుణాలకు ముగ్గురిని ఎంపిక చేస్తామన్నారు. మధ్యవర్తులను నమ్మి నష్టపోవదని తెలిపారు.

స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

నెల్లూరు (టౌన్) : విద్యార్థిని ప్రీతీభాయ్ చావుకు కారణమైన కట్టమంచి స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నందకిరణ్ డిమాండ్ చేశారు. బాలాజీనగర్‌లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కర్నూల్ జిల్లాలో కట్ట మం చి స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థి ప్రీతీభాయ్‌ను కరస్పాండెంట్ చంపి ఫ్యాన్‌కు ఉరేశారని ఆరోపించారు. రమణ, సనత్, సాయి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల సమ్మె విరమణ



నెల్లూరు (మినీబైపాస్) : తపాలా శాఖ ఏఐజీడీఎస్‌యూ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా కార్మికులు చేపడుతున్న సమ్మెను మంగళవారం విరమించారు. ఈ సందర్భంగా ఏఐజీడీఎస్‌యూ నెల్లూరు డివిజన్ కార్యదర్శి దుద్దు రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం తమ డిమాండ్లపై ప్రభుత్వం మంగళవారం రాత్రి సానుకూలంగా స్పందించిందని ఆనందం వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం ఏఐజీడీఎస్‌యూ ఉద్యోగులు మినీబైపాస్ రోడ్డులోని నేతాజీ విగ్రహం వద్ద విజయోత్సవ సభను నిర్వహించారు. బీపీఈఎఫ్ క్లాస్ -3 రాష్ట్ర అధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, అఖిల భారతతపాలా ఉద్యోగుల సంక్షేమ సంఘం నెల్లూరు డివిజన్ కార్యదర్శి ఎండీ ఇస్మాయిల్, టి.వేమయ్య, ఆర్.సతీష్, వి.నాగరాజు, ఎం.నాగరాజు, కృష్ణమూర్తి, శివరామకృష్ణ, అరుణ్ యాదవ్, అజీజ్, రవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పంటర్ల అరెస్ట్

నెల్లూరు సిటీ : హోటల్‌లో రూమ్‌ను అద్దెకు తీసుకుని క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఆరుగురు పంటర్లను నాలుగో నగర పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన లీలామోహన్‌రెడ్డి, వివేక్ సయూబ్, సురేంద్ర, అనిల్‌కుమార్‌రెడ్డి, మల్లయ్య కలిసి వీఆర్సీ సెంటర్‌కు సమీపంలోని ఓ హోటల్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారు.

ఖాతాదారుల సేవలో ఇండియన్‌బ్యాంక్

నెల్లూరు(బృందావనం) : ఖాతాదారుల సేవలో ఇండియన్ బ్యాంక్ ముందంజలో ఉందని ఆ బ్యాంక్ జోనల్ మేనేజర్ లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక ట్రంకురోడ్డు గాంధీబొమ్మ సెంటర్లో బుధవారం ఖాతా దారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంక్ ఏర్పాటై 112 ఏళ్ల గడిచాయన్నారు. ఎస్‌బీఐ ఏర్పడిన తర్వాత అధికలాభాలు గడిస్తున్న బ్యాంక్ ఇండియన్ బ్యాంక్‌గా ఆయన వివరించారు. రైస్‌మిల్లర్లుకు తక్కువ వడ్డీతో రుణ సదుపాయం కలిగిస్తోందన్నారు. ఏజీఎం నటరాజ్ పాల్గొన్నారు.

ప్రకాశం పంతులు సేవలు వెలకట్టలేనివి

- బ్రాహ్మణ కార్పొరేషన్ బడ్జెట్ పెంచాలి
- రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షుడు



నివాళులర్పిస్తున్న కలెక్టర్ ముత్యాలరాజు, చంద్రమౌళి, భువనేశ్వరి ప్రసాద్ తదితరులు

నెల్లూరు (బృందావనం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి సీఎం, స్వాతంత్ర్య సమరయోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు వెలకట్టలేనివని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వెల్లంచేటి చంద్రమౌళి అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు 145వ జయంతిని పురస్కరించుకుని మద్రాస్ బస్టాండ్ సమీపంలోని ప్రకాశం పంతులు విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం బ్రాహ్మణ కార్పొరేషన్‌కు బడ్జెట్‌ను రూ.150 కోట్ల నుంచి రూ.500 కోట్లు పెంచాలన్నారు. ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని సచివాలయ సముదాయానికి టంగుటూరి ప్రకాశం పేరుపెట్టాలని కోరారు. బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా కో–ఆర్డినేటర్, కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, బ్రాహ్మణసంఘం నాయకులు ముప్పిరాల సుబ్రహ్మణ్యం, ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్, గుడ్లదొన వాసుదేవరావు, టి.భాస్కర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను జయప్రదం చేద్దాం

- విక్రమసింహపురి గణేష్‌ఉత్సవ సమితి



ర్యాలీ నిర్వహిస్తున్న విక్రమసింహపురి గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు

నెల్లూరు (బృందావనం) : నగరంలో గణేష్ ఉత్సవాలను భక్తులు, మిత్రమండళ్ల సహకారంతో జయప్రదం చేయాలని విక్రమసింహపురి గణేష్ ఉత్సవ సమితి పిలుపునిచ్చింది. నగరంలో వివిధ ప్రాంతాల్లోని కూడళ్లలో తాత్కాలిక వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ఏకదంతుని రూపాన్ని ముద్రించిన కాషాయ జెండాలు, గణేషుని స్తుతి, భక్తిగీతాలకు సంబంధించిన సీడీల పంపిణీ చేశారు. స్థానిక గాంధీబొమ్మ కూడలి నుంచి విక్రమసింహపురి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సమితి నిర్వాహకులు కార్పొరేటర్ పిట్టి సత్యనాగేశ్వరరావు, వీహెచ్‌పీ రాష్ట్ర కార్యదర్శి మెంటా రామమోహన్‌రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పి.సురేంద్రరెడ్డి, కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, దాసరి రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అందుబాటులో డయాలసిస్ సేవలు



డయాలసిస్ యూనిట్లను ప్రారంభిస్తున్న దృశ్యం

నెల్లూరు (బారకాసు) : నానాటికీ కిడ్నీ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతోందని దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం డయాలసిస్ సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చిందని జీజీహెచ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ చాట్ల నరసింహారావు అన్నారు. బుధవారం జీజీహెచ్‌లోని డయాలసిస్ విభాగంలో కొత్తగా ఏర్పాటు చేసిన రెండు డయాలసిస్ యూనిట్లను ఆయన ప్రారంభించారు. చాట్ల మాట్లాడుతూ ఇప్పటి వరకు ఇక్కడి విభాగంలో మూడు డయాలసిస్ యూనిట్లు మాత్రమే ఉండేవని అయితే రోగుల సంఖ్య అధికంగా ఉందన్నారు. అందువల్ల అదనంగా మరో రెండు కొత్త డయాలసిస్ యూనిట్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ విభాగంలో ఒక టెక్నీషియన్ ఉండటం వల్ల పనిభారం అధికమవుతుందని అందువల్ల మరో టెక్నీషియన్‌ను నియమించుకోవాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ రాధాకృష్ణరాజుకు సూచించారు. డయాలసిస్ రోగులకు ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా కింద ప్రతి నెలా రూ.2500 పింఛన్ ఇవ్వనున్నట్లు అందుకు జీఓ కూడా విడుదల చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ వరప్రసాద్, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ కౌరాణి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కో–ఆర్డినేటర్ డాక్టర్ దయాకర్, హెచ్ఓడీలు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ రవికుమార్, డాక్టర్ శోభారాణి, డాక్టర్ అనూష పాల్గొన్నారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ గుంతలో ట్రాక్టర్



పైప్‌లైన్‌లో దిగబడిన ట్రాక్టర్ టక్కు

నెల్లూరు (వీఆర్సీసెంటర్) : నగరంలోని 53, 54 డివిజన్లలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలో ఎల్అండ్‌టీ కంపెనీ ఇష్టానుసారంగా గుంతలు తవ్వి పూడ్చకుండా వదిలేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం స్థానిక వెంకటేశ్వరపురం లక్ష్మీవీధి ప్రధాన రహదారిలో ఈ గుంతలో ఓ ట్రాక్టర్ దిగబడింది. ఆ సమయంలో ట్రాక్టర్ పక్కకు వాలిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యార్థులకు పాఠశాలకు వెళ్తున్న మార్గంలో ప్రమాద వశాత్తు బోల్తాపడి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా గుంతలు తవ్విన ప్రాంతాల్లో పూడ్చివేసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

మార్కెట్లోకి సీటీ 100 విడుదల

నెల్లూరు (టౌన్) : స్థానిక ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని శ్రీగాయత్రి బజాజ్ షోరూంలో బజాజ్ కంపెనీకి చెందిన సీటీ 100 బైక్‌ను బుధవారం మోటారు వాహనాల అధికారి ఆదినారాయణ మార్కెట్లోకి విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఆకర్షణీయమైన డెకార్స్‌తో 100 సీసీ, ఎలక్ట్రిక్ స్టార్ట్, ఫ్యూయల్ గేజ్‌తో అత్యాధునిక సౌకర్యాలు కలిగి ఉందన్నారు. లీటరు పెట్రోల్‌కు 89 కిలోమీటర్లు వస్తుందని చెప్పారు. షోరూం ఎండీ వినీల్‌రెడ్డి, జీఎం రాఘవేంద్ర, సేల్స్ మేనేజర్ రాఘవేంద్ర పాల్గొన్నారు. అలాగే ఎంజీ బ్రదర్స్ షోరూంలో బుధవారం బజాజ్ కంపెనీ ఎలక్ట్రిక్ స్టార్ట్ సీటీ 100 బైక్‌ను మార్కెట్లోకి విడుదల చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్డపనేని రాజానాయుడు, సేల్స్ మేనేజర్ మోజెస్, వర్క్స్ మేనేజర్ రంగబాబు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం

– 50 వేల మందికి ఉచితంగా వ్రతకల్పం పంపిణీ



మాట్లాడుతున్న సత్యంజీ అధినేత సత్యనారాయణ

నెల్లూరు (వీఆర్సీసెంటర్) : పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ మట్టి వినాయకుడి ప్రతిమలనే పూజిద్దామని సత్యంజీ గ్రూప్ అధినేత గోపిశెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం 50 వేల వినాయక వ్రతకల్పం, నిత్య పూజా పుస్తకాలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు తాము తమ గ్రూప్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. వ్రతకల్పం పుస్తకాలను కావాల్సిన వారు హరనాథపురంలోని తమ కార్యాలయంలో కానీ, 996311003 నంబరులో సంప్రదించాలని కోరారు. అనంతరం వ్రత కల్పం పుస్తకాన్ని ఆవిష్కరించారు. సత్యంజీ గ్రూప్ 200 మంది సభ్యులకు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సత్యంజీ గ్రూప్ సీఈఓ జి.మహేష్ పాల్గొన్నారు.

వందేళ్ల చరిత్ర రైతుల చలువే



నెల్లూరు (వీఆర్సీ సెంటర్) : జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుం టుందంటే ఆ గొప్పతనం రైతులు, సిబ్బంది, పాలక మండలి చలువేనని బ్యాంక్ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి అన్నారు. బ్యాంకు ఆవరణలో బుధవారం వందేళ్ల ప్రగతిని చాటి చెప్పేందుకు గ్యాస్ బెలూన్స్‌ను ఎగరవేశారు. ఆయన మాట్లాడుతూ బ్యాంక్ వందేళ్ల పండగను రైతుల సమక్షంలో రైతుల పండగగా నిర్వహించ తలపెట్టామన్నారు. బ్యాంక్ వైస్‌చైర్మన్ నల్లపరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, డైరెక్టర్లు శివరామకృష్ణ, మోహన్‌రావు, వెంకటేశ్వర్లగౌడ్, రమణారెడ్డి, కృష్ణమూర్తి, సీఈఓ వై.సరిత, డీజీఎంలు ఉషారాణి, నాగేంద్రకుమారి, ఏజీఎం వై.దయాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నియంతపాలన సాగిస్తున్న చంద్రబాబు

నెల్లూరు (వీఆర్సీ సెంటర్) : ప్రజాస్వామ్యంలో సీఎం చంద్రబాబునాయుడు నియంతపాలన సాగి స్తున్నారని పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎల్లంకి వెంకటేశ్వర్లు అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజా సంఘాలు చేస్తున్న ధర్నాలు, నిరసనలకు పోటీగా ప్రభుత్వం పోలీసులతో పోటీ ధర్నా చేయిస్తున్నారని దుయ్యబట్టారు. బీజేపీ కూడా ఇటువంటి వాటికి పూనుకుంటుందని, ఛత్తీస్‌ఘడ్‌లో గిరిజనుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లి పౌరహక్కుల సంఘం నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడం దారుణమన్నారు. ఎన్‌కౌంటర్ల పేరుతో హతమార్చడం చూస్తుంటే జీవించే హక్కుకు భద్రత లేకుండా పోయిందన్నారు. ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ అణచివేతకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 2, 3 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే అఖిల భారత సదస్సును జయప్రదం చేయాలని కోరారు. పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎన్.కేశవులు, శీనయ్య, రత్నం, నాగరాజు, కె.గురుస్వామి, వి.చిట్టిబాబు, వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం –50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరీ 2) జౌల్
3) కిలోకెలరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) α : β : γ = 1 : 3 : 2
2) α : β : γ = 3 : 2 : 1
3) α : β : γ = 2 : 3 : 1
4) α : β : γ = 1 : 2 : 3

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకాదు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరి మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమినియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అధమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ఫ్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డీవార్

44. థర్మాస్ ఫ్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అధమ పరావర్తనం
2) అధమ శోషణం, అధమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అధమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో ఎంతో ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళలో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 4	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

What is the profession of W?



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

Model Questions

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer
4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

Person	Instrument	Profession
1) R	Guitar	Professor
2) S	Sitar	Doctor
3) T	Trumpet	Author
4) U	Saxophone	Choreographer

5) None of these

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?
1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ



10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.

The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers.

Mrs. Reena and her mother-in-law both are Lawyers

Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ

ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ

iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.

iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ82648 2) δ24688
3) δ26488 4) δ28648
5) δ26848

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011
II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression 'A < C ≥ B = D ≤ E' is definitely true?
1) A ≤ D 2) E = C 3) D > C
4) E < B 5) None

24. In which of the following expressions will the expression 'L > P' be definitely false?
1) L > M ≥ N = P
2) P = N ≥ L > M
3) P ≤ M ≤ N < L
4) L > M = N ≥ P
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that 'V > Z' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 2) 3 3) 1
4) 2 5) 5 6) 4

(7-12):

T	V	U	S	R
↑	↑	↑	↑	↑
M	O	P	Q	N

7) 4 8) 5 9) 4
10) 2 11) 2 12) 2

(13-15):



13) 1 14) 3 15) 2 16) 5
17) 4 18) 3 19) 2 20) 1

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.


22) 1; Only I follows.


23) 5; None of the expression follows.

24) 2; P = N ≥ L > M. Hence, P > L is definitely true and L > P is definitely false.


25) 4; V>W≥X > Z. Hence, V > Z

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింపబడడం పీల్చివేయబడడం) జరుగుతుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగవచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకోవచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశలకూ చెదురుతుంది. ఇలా పరిసరాలలోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తువు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్లు పడుతుంది




అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి



దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?



నెల్లూరు జెడ్పీ సీఈఓగా సుబ్రహ్మణ్యం



నెల్లూరు (క్రైమ్) : నెల్లూరు జెడ్పీ సీఈఓగా సీహెచ్ సుబ్రహ్మణ్యంను నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో నెల్లూరు జెడ్పీ సీఈఓగా పనిచేస్తున్న బి.రామిరెడ్డి ఈ ఏడాది ఫిబ్రవరి 17న ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నెల్లూరు ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసిన విషయం విదితమే. అప్పటి నుంచి ఇన్‌చార్జ్ సీఈఓగా నెల్లూరు ఎంపీడీఓ డి. వసుమతి వ్యవహరిస్తున్నారు. తాజాగా జెడ్పీ సీఈఓగా సుబ్రహ్మణ్యం నియమితులయ్యారు. సుబ్రహ్మణ్యం ప్రస్తుతం కడప పంచాయతీ అధికారిగా పనిచేస్తున్నారు. గుంటూరు జిల్లాకు చెందిన సుబ్రహ్మణ్యం 1994 గ్రూప్–1 టాప్ ర్యాంకర్. డీపీఓగా తూర్పుగోదావరి, కృష్ణ, గుంటూరు, వైఎస్సార్, నెల్లూరు జిల్లాల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. జెడ్పీ ఇన్‌చార్జ్ సీఈఓగా అనంతపురం, కృష్ణ, గుంటూరు, తూర్పుగోదావరి జిల్లాల్లో పని చేశారు. తాను చేసిన సేవలకు గాను ప్రభుత్వం నుంచి అవార్డులను అందుకున్నారు. వినాయకచవితి పండుగ అనంతరం సుబ్రహ్మణ్యం నెల్లూరు జెడ్పీ సీఈఓగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

సింహపురికి 'సిక్కా' క్లబ్ హౌస్ మణిహారం

- జిల్లాలో సినీరంగం అభివృద్ధి
- సెప్టెంబరు 2న సిక్కాక్లబ్ హౌస్ ప్రారంభం
- సినీనటి కవిత



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న నటి కవిత, పీఎస్‌రెడ్డి, వెంకట్రావు తదితరులు

నెల్లూరు (బృందావనం) : కళాకారులకు, కళామతల్లికి, సినీరంగ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడే నెల్లూరు నగరానికి సమీపంలో ఏర్పాటు కానున్న సౌత్ ఇండియన్ సినీ కల్చరల్ అసోసియేషన్ (సిక్కా) క్లబ్ హౌస్ ఒక మణిహారం కానుందని సిక్కా డైరెక్టర్, సీనియర్ నటి కవిత అన్నారు. స్థానిక ఇస్కాన్ సిటీలోని 'సిక్కా'క్లబ్ హౌస్ అతిథిగృహంలో 'సిక్కా'క్లబ్ హౌస్ బ్రోచర్‌ను బుధవారం ఆమె విడుదల చేశారు. ఆమె మాట్లాడుతూ తన వంతుగా సిక్కా అభివృద్ధికి పాటు పడతానన్నారు. నెల్లూరులో 'సిక్కా క్లబ్ హౌస్' ఏర్పాటుకు దీక్షగా ఆ సంస్థ చైర్మన్ పీఎస్‌రెడ్డి కృషి చేయడం అభినందనీయులన్నారు. ఫిల్మ్ ఇనిస్టిట్యూట్, ఫిల్మ్ చాంబర్, 24 క్రాఫ్ట్స్ ఇండస్ట్రీ అంటే ప్యాషన్ అన్నారు. అయితే సినీ పరిశ్రమకు ఎటువంటి సంబంధం లేని వ్యక్తి, అధ్యాపకుడు పీఎస్‌రెడ్డి సినీరంగ అభివృద్ధికి కంకణం కట్టుకోవడం ప్రశంసనీయమన్నారు. నెల్లూరులో ఫిల్మ్ ఇండస్ట్రీ పెట్టాలన్న ఆలోచన అభినందనీయం. కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాలకు అందుబాటులో 'సిక్కా' క్లబ్‌హౌస్‌ను దక్షిణ భారతదేశం పేరుతో పెట్టడం ఆయన కళామ తల్లిసేవలకు నిదర్శనమన్నారు. సిక్కా ప్రెసిడెంట్ పీఎస్‌రెడ్డి మాట్లాడుతూ సిక్కాక్లబ్ హౌస్‌ను సెప్టెంబరు 2న సాయంత్రం 6 గంటలకు వెంకటాచలం సమీపంలో అనుపల్లిపాడు వద్ద 40 మంది సినీ కళాకారులు, జిల్లాలోని అధికార, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. తొలి రోజు రెండు సినిమాలు షూటింగ్ ప్రారంభం కానున్నాయన్నారు. ఈ చిత్రాలకు పి. చంద్రశేఖర్‌రెడ్డి, కంకణాల శ్రీనివాస్‌రెడ్డి దర్శకత్వం వహించనున్నారని పీఎస్‌రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో 'సిక్కా క్లబ్ హౌస్' వైస్ ప్రెసిడెంట్ సూర్యనారాయణరెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ ద్రోణాదుల వెంకట్రావు, టెక్నికల్ డైరెక్టర్ కోనిక రమణయ్య, క్లబ్ సీఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం పంతులు జీవితం ఆదర్శనీయం

– కలెక్టర్ ముత్యాలరాజు



మద్రాసు బస్టాండ్ వద్ద ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్, జేసీ 2, డీఆర్వో తదితరులు

నెల్లూరు (అర్బన్) : పేదల కోసం, స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ప్రకాశం పంతులు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని కలెక్టర్ ముత్యాలరాజు అన్నారు. ప్రకాశం పంతులు 146వ జయంతిని పురస్కరించుకుని ముందుగా కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మద్రాసు బస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. 1931లో రాజమండ్రి తొలి మేయర్‌గా, తర్వాత కాలంలో ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన ప్రకాశం పంతులు నిజాయితీగా, నిస్వార్థంతో పని చేశారని కొనియాడారు. బ్రిటీష్ సైమన్ కమిషన్‌కు ఎదురొడ్డి తన చాతిని చూపి కాల్చుమన్న గొప్ప ధైర్యశాలని, ఆంధ్రకేసరి బిరుదాంకితుడని కొనియాడారు. ఉప్పు సత్యాగ్రహం, హిందూ–ముస్లింల సమస్యల పరిష్కారం, విదేశీ వస్తువుల బహిష్కరణ తదితర వాటిల్లో చురుగ్గా పాల్గొని తనదైన ముద్రవేసిన మేధావి అన్నారు. వృత్తి రీత్యా న్యాయవాదిగా ఉండి ఎన్నో సంచలనాలకు కేంద్ర బిందువయ్యారన్నారు. ప్రకాశం బ్యారేజీ నిర్మాణం కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో నేటి తరం మంచి నాయకులుగా ఎదగాలని కోరారు. మద్రాసు బస్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జేసీ– 2 వెంకటసుబ్బారెడ్డి, డీఆర్వో వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానభూమి పోర్టల్‌లో పక్కాగా నమోదు చేయాలి



మాట్లాడుతున్న ఆర్‌ఐఓ బాబూజాకబ్

నెల్లూరు (టౌన్) : జ్ఞానభూమి పోర్టల్‌లో విద్యార్థుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి బాబు జాకబ్ తెలిపారు. స్థానిక డీకేడబ్ల్యూ కళాశాలలో బుధవారం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలల ప్రిన్సిపల్స్‌తో సమావేశం నిర్వహించారు. స్కాలర్‌షిప్‌కు అర్హత ఉన్న విద్యార్థులతో పాటు అర్హత లేని విద్యార్థుల వివరాలు గ్రూపుల వారిగా జ్ఞానభూమి పోర్టల్‌లో సులభంగా పొందుపరచాలని చెప్పారు. ప్రతి కళాశాల ప్రిన్సిపల్ ఆధార్‌తో అనుసంధానం చేసిన మొబైల్ నంబరుతో ఎప్పటికప్పుడు విద్యార్థుల హాజరు వివరాలను ఈసైన్ సహాయం ద్వారా నమోదు చేయాలన్నారు. ఈ విద్యాసంవత్సరానికి సంబంధించిన సైన్స్ ప్రాక్టికల్స్‌ను విద్యార్థులతో చేయించాలని తెలిపారు. ప్రాక్టికల్స్‌ను పర్యవేక్షించేందుకు ఇంటర్ బోర్డు ప్రత్యేక టీమ్‌లు ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రయోగాలు నిర్వహించని కళాశాలలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వృత్తివిద్యాశాఖాధికారి వెంకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచాలన్నారు. గత ఏడాది కంటే ఎక్కువ ఉత్తీర్ణత శాతం వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

అమరావతి కళాశాల గుర్తింపు రద్దు

నెల్లూరు (టౌన్) : వెంకటగిరి పట్టణంలోని అమరావతి జూనియర్ కళాశాల గుర్తింపును రద్దు చేసినట్లు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి బాబూ జాకబ్ ఒక ప్రకటనలో తెలిపారు. తక్షణమే కళాశాలను మూసివేసి విద్యార్థులకు సంబంధించిన అన్ని రకాల సర్టిఫికెట్లను అందజేయాలన్నారు. లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

సింహవాహనంపై వెంకయ్యస్వామి చిద్విలాసం



సింహ వాహనంపై వెంకయ్యస్వామి

సర్వేపల్లి (వెంకటాచలం) : గొలగమూడి వెంకయ్యస్వామి బుధవారం సింహవాహనపై చిద్విలాసంగా ఊరేగారు. 35 ఆరాధనోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయంలో నిత్య పూజలు అనంతరం స్వామివారిని సింహవాహనంపై కొలువుదీర్చి విశేషపూలతో అలంకరించారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ సింహవాహనంపై ఆశీనులైన వెంకయ్యస్వామిని గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవం ముందు వెంకయ్యస్వామి ఆశ్రమ భజన బృందం కోలాట ప్రదర్శనలు చేశారు. భక్తులు ఓం నారాయణ.. ఆది నారాయణ నామస్మరణతో భక్తి గీతాలను ఆలపించారు. సింహవాహన సేవకు నెల్లూరుకు చెందిన కాకుటూరు సూర్యప్రతాప్‌రెడ్డి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

కనుల పండువగా గరుడ వాహనసేవ

ఆరాధనోత్సవాల్లో భాగంగా రాత్రి గరుడ వాహనసేవ నిర్వహించారు. గరుడ వాహనంపై స్వామివారిని ఆశీనులను చేసి విద్యుద్దీప, పూలాలంకరణ ఆకర్షణీయంగా చేశారు. గరుడ వాహన సేవ గొలగమూడి వీధుల్లో కనుల పండుగా సాగింది. గ్రామోత్సవాన్ని వేలాది మంది భక్తులు తిలకించారు. గరుడవాహన సేవకు నెల్లూరుకు చెందిన బీవీ లక్ష్మి, ఆమె కుమారుడు హేమంత్‌రెడ్డి ఉభయకర్తలుగా వ్యవహరించారు. అనంతరం పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.

నేడు వెంకయ్యస్వామి ఆరాధనోత్సవం

వెంకయ్యస్వామి 35వ ఆరాధనమహోత్సవం గురువారం జరగనుంది. ఉదయం 9 గంటలకు సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి దంపతులతో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. 10 గంటలకు రథోత్సవం జరుగుతుంది. ఆరాధనోత్సవానికి వచ్చే భక్తులకు నిడిగుంటపాలెంకు చెందిన కట్టంరెడ్డి విజయమోహన్‌రెడ్డి, రాజ్యలక్ష్మి దంపతులు అన్నసంతర్పణ చేయనున్నారు. రాత్రి 8 గంటలకు తెప్ప మహోత్సవం కనుల పండువగా సాగనుంది. గురువారం చివరి రోజున కావడంతో ఆరాధన మహోత్సవానికి సుమారు లక్ష మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారని ఆశ్రమ ఈఓ బాలసుబ్రహ్మణ్యం అంచనా వేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లును పూర్తి చేశారు. తాగునీటి సరఫరా కేంద్రాలు, నిత్య అన్నదాన కేంద్రం, వైద్య శిబిరాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయించారు.

పూజాపత్రం ఆరోగ్యహితం



పంచభూతాలను, ప్రకృతిని ఆరాధించడం భారతీయ సంస్కృతి గొప్పతనం. హిందూ ఆరాధనలు, పండగలకు ప్రపంచంలోనే ప్రత్యేక స్థానం ఉంది. ప్రకృతిని కాపాడుకుంటూ జీవించడమే సంస్కృతి అని సంప్రదాయాలు చెబుతున్నాయి. ప్రతి పూజ, ఆధ్యాత్మిక కార్యక్రమం వెనుక శాస్త్ర విజ్ఞానం దాగుందనే విషయాన్ని శాస్త్రవేత్తలు సైతం స్పష్టం చేస్తున్నారు. వినాయక చవితి పూజలోనూ ఇలాంటి అంశాలే ఉన్నాయి. ప్రకృతిని ఉపయోగించుకుంటూ దానిని పరిరక్షించాలని చాటే అతి పెద్ద పండగలలో గణపతి చతుర్థి ఒకటి. గోరంత పత్రికి కొండంత వరాలు గుప్పిస్తాడు గణేషుడు. చవితికి వినాయకుడిని ఏకవింశతి (21) పత్రాలతో పూజించడం సంప్రదాయం. ప్రకృతి వనరులను మానవ ఆరోగ్యానికి ఉపయోగించుకోవడంతో పాటు వాటిని దైవ సమానంగా చూసుకోవాలని పత్రి పూజ స్పష్టం చేస్తోంది. ప్రతి పత్రంలోనూ ఎన్నో ఔషధ గుణాలున్నాయి. వీటిని నిమజ్జనం సమయంలో నదులు, కాలువల్లో విడిచి పెట్టడం ద్వారా వాటిలోని ఔషధ గుణాలు నీటిని శుభ్రం చేస్తాయన్నది పత్రి పూజ అంతరార్థం. వినాయకుడికి సమర్పించే 21 రకాల పత్రి.. వాటి విశిష్టత.. ఆ సందర్భంలో పఠించాల్సిన మంత్రాలు మీ కోసం.

1 ఓం సముఖాయ నమః మాచీపత్రం పూజయామి



మాచీ పత్రం : తెలుగులో దీనిని మాచ పత్రి అంటారు. చామంతి జాతికి చెందిన ఈ ఆకులు సువాసన వెదజల్లుతాయి. ఇవి దద్దుర్లు, తలనొప్పి, వాత నొప్పులు, కంటి సంబంధ, చర్మ సంబంధ వ్యాధులను తగ్గిస్తాయి.

2 ఓం గణాధిపాయనమః బృహతీ పత్రం పూజయామి



బృహతీ పత్రం : దీనిని ములక, వాకుడాకు అంటారు. ఇవి వంగ ఆకుల మాదిరి, తెల్లని చారలుండే గుండ్రని పండ్లతో ఉంటాయి. ఇది దగ్గు, జలుబు, జ్వరం, అజీర్ణం, మూత్ర, నేత్ర వ్యాధులను నయం చేస్తుంది. దంత ధావనానికి కూడా ఉపయోగిస్తారు.

3 ఓం ఉమాపుత్రాయ నమ : బిల్వ పత్రం పూజయామి



బిల్వ పత్రం : బిల్వ పత్రం అంటే మారేడు ఆకు. మూడు ఆకులుగా, ఒక ఆకుగా కూడా లభ్యమవుతాయి. ఇవి శివుడికి ఇష్టమైనవి. మహాలక్ష్మికి కూడా ఇష్టమైనవని చెబుతారు. ఇది జిగట విరేచనాలు, జ్వరం, మధుమేహం, కామెర్లు, నేత్ర వ్యాధులు, శరీర దుర్గంధాన్ని తగ్గిస్తుంది.

4 ఓం గజాననాయ నమ : దూర్వాయుగ్మం పూజయామి



దూర్వా యుగ్మం : దూర్వా యుగ్మం అంటే గరిక. ఇందులో తెల్ల గరిక, నల్ల గరిక అనే రకాలున్నాయి. ఇది వినాయకుడికి అత్యంత ప్రీతిపాత్రమైనది. చర్మ వ్యాధులు, దద్దుర్లు, మూత్రంలో మంట, ముక్కు, ఉదర సంబంధ వ్యాధులు, అర్శ మొలలను నివారిస్తుంది.

5 ఓం హరసూనవే నమః దత్తూర పత్రం పూజయామి



దత్తూర పత్రం : దత్తూర అంటే ఉమ్మెత్త మొక్క. ఇది సెగ గడ్డలు, స్తనవాపు, చర్మ, శ్వాసకోశ వ్యాధులు, పేను కొరుకుడు, నొప్పులు, రుతు వ్యాధుల నివారణకు ఉపయోగపడుతుంది. ఇది విషం కాబట్టి జాగ్రత్తగా వాడుకోవాలి.

6 ఓం లంబోదరాయ నమః బదరీ పత్రం పూజయామి



బదరీ పత్రం : బదరీ పత్రం అంటే రేగు ఆకు. ఇందులో రేగు, జిట్రేగు, గంగరేగు అనే మూడు రకాలున్నాయి. జీర్ణకోశ, రక్త సంబంధ వ్యాధులు, చిన్న పిల్లలకు వచ్చే వ్యాధుల నివారణకు ఉపయోగపడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తుంది.

7 ఓం గుహాగ్రజాయనమః అపామార్గ పత్రం పూజయామి



అపామార్గ పత్రం : తెలుగులో ఉత్తరేణి అంటారు. గింజలు సన్నటి ముళ్లను కలిగి ఉంటాయి. ఇది దంత ధావనానికి, పిప్పి పన్ను, చెవిపోటు, రక్తం కారటం, అర్శమొలలు, ఆణెలు, గడ్డలు, అతి ఆకలి, జ్వరం, మూత్ర పిండాలలో రాళ్లను నివారించడానికి ఉపయోగపడుతుంది.

8 ఓం గజకర్ణాయనమః తులసీ పత్రం పూజయామి



తులసీ పత్రం : హిందువులు దేవతార్చనలో వీటిని విధిగా వాడతారు. ఇది దగ్గు, జలుబు, జ్వరం, చెవిపోటు, పన్ను నొప్పి, తుమ్ములు, చుండ్రు, అతిసారం, గాయాలను తగ్గిస్తుంది. ముఖ సౌందర్యం, వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుంది.

9 ఓం ఏకదంతాయ నమః చూత పత్రం పూజయామి



చూత పత్రం : అంటే మామిడి ఆకు. ఈ ఆకులకు శుభకార్యాల్లో విశిష్ట స్థానం ఉంది. వీటిని వాడని హైందవ గృహాలు ఎక్కడా ఉండవు. ఇది రక్త విరేచనాలు, చర్మ వ్యాధులు, ఇంట్లోని క్రిమికీటకాల నివారణకు ఉపయోగపడుతుంది.

10 ఓం వికటాయ నమః కరవీర పత్రం పూజయామి



కరవీర పత్రం : దీనినే గన్నేరు అంటారు. దీని పువ్వులు తెలుపు, పసుపు, ఎరుపు రంగుల్లో ఉంటాయి. ఈ పువ్వులకు పూజల్లో విశిష్ట స్థానం ఉంది. ఇది కణుతులు, తేలు కాట్లు, విషకీటకాల కాట్లు, దురద, కంటి సంబంధ, చర్మ సంబంధ వ్యాధులను తగ్గిస్తుంది.

11 ఓం భిన్నదంతాయ నమః విష్ణుక్రాంత పత్రం పూజయామి



విష్ణుక్రాంత పత్రం : ఇది నీలం, తెలుపు పువ్వులుండే చిన్న మొక్క. నీలం రంగు పువ్వులుండే మొక్కను విష్ణుక్రాంత అని పిలుస్తారు. ఇది జ్వరం, కఫం, పడిశం, దగ్గు, ఉబ్బసం వంటి వ్యాధులను తగ్గించడానికి, జ్ఞాపక శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడుతుంది.

12 ఓం వటవే నమః దాడిమీ పత్రం పూజయామి



దాడిమీ పత్రం : దాడిమీ అంటే దానిమ్మ మొక్క. శక్తి స్వరూపిణి అంబకు దాడిమీ ఫల నైవేద్యం ఎంతో ఇష్టం. అతిసారం, విరేచనాలు, దగ్గు, కామెర్లు, అర్శమొలలు, ముక్కు నుంచి రక్తం కారటం, కండ్ల కలకలు, గొంతు నొప్పి, చర్మవ్యాధుల్ని తగ్గిస్తుంది.

13 ఓం సర్వేశ్వరాయ నమ : దేవదారు పత్రం పూజయామి



దేవదారు పత్రం : దేవతలకు అత్యంత ఇష్టమైన ఆకు దేవదారు. దీని మానుతో చెక్కే విగ్రహాలకు సహజత్వం ఉంటుంది. ఇది అజీర్తి, పొట్ట సంబంధ వ్యాధులు, చర్మ వ్యాధులు, కంటి వ్యాధులను తగ్గిస్తుంది.

14 ఓం ఫాలచంద్రాయ నమ : మరువక పత్రం పూజయామి



మరువక పత్రం : వీటిని ధవనం, మరువం అంటారు. ఆకులు ఎండినా సువాసన వెదజల్లటం దీని ప్రత్యేకత. జీర్ణశక్తిని పెంపొందిస్తుంది. జట్టు రాలటం, చర్మ వ్యాధులను తగ్గిస్తుంది.

15 ఓం హేరంభాయ నమః సింధువార పత్రం పూజయామి



సింధువార పత్రం : వీటినే వావిలి అంటారు. ఇవి జ్వరం, తలనొప్పి, కీళ్లనొప్పులు, గాయాలు, చెవిపోటు, చర్మ వ్యాధులు, మూర్ఛ వ్యాధి, ప్రసవం అనంతరం వచ్చే ఇబ్బందులను తగ్గిస్తాయి.

16 ఓం శూర్పకర్ణాయ నమః జాజీ పత్రం పూజయామి



జాజి పత్రం : ఇది సన్న జాజిగా పిలవబడే మల్లి జాతి మొక్క. వీటి పువ్వుల నుంచి సుగంధ తైలం తీస్తారు. వాత నొప్పులు, జీర్ణాశయ వ్యాధులు, మలాశయ వ్యాధులు, నోటిపూత, దుర్వాసన, కామెర్లు, చర్మ వ్యాధులను తగ్గిస్తుంది.

17 ఓం సురాగ్రజాయ నమః గండకీ పత్రం పూజయామి



గండకీ పత్రం : దీనిని లతా దూర్వా, దేవ కాంచనం అంటారు. మూర్ఛ, కఫం, పొట్ట సంబంధ వ్యాధులు, నులి పురుగులను నివారిస్తుంది. దీని ఆకులను ఆహారంగా కూడా వినియోగిస్తారు.

18 ఓం ఇభవక్త్రాయ నమః శమీ పత్రం పూజయామి



శమీ పత్రం : జమ్మి చెట్టు ఆకులనే శమీ పత్రాలంటారు. ఇది కఫం, మూలవ్యాధి, కుష్టు వ్యాధి, అతిసారం, దంత వ్యాధులను నివారించేందుకు ఉపయోగపడుతుంది.

19 ఓం వినాయకాయ నమః అశ్వత్థ పత్రం పూజయామి



అశ్వత్థ పత్రం : రావి ఆకులను అశ్వత్థ పత్రాలంటారు. ఇవి మల బద్ధకం, కామెర్లు, వాంతులు, మూత్ర వ్యాధులు, జ్వరాలు, నోటిపూత, చర్మ వ్యాధులను నివారిస్తాయి. జీర్ణశక్తిని, జ్ఞాపక శక్తిని పెంపొందిస్తాయి.

20 ఓం సురసేవితాయ నమః అర్జున పత్రం పూజయామి



అర్జున పత్రం : తెల్ల మద్దిచెట్టు ఆకులను అర్జున పత్రాలంటారు. ఇవి మర్రి ఆకులను పోలి ఉంటాయి. ఇది అడవులలో పెరిగే పెద్ద వృక్షం. చర్మ వ్యాధులు, కీళ్ల నొప్పులు, మలాశయ దోషాలు, గుండె జబ్బుల నివారణకు బాగా పనిచేస్తుంది.

21 ఓం కపిలాయనమః అర్కపత్రం పూజయామి



అర్క పత్రం : జిల్లేడు ఆకులను అర్క పత్రాలంటారు. శివుడికి ప్రీతిపాత్రమైనవి. ఇవి చర్మ వ్యాధులు, సిగ గడ్డలు, కీళ్ల నొప్పులు, చెవిపోటు, కోరింత దగ్గు, దంతశూరి, విరేచనాలు, తిమ్మిర్లు, బోధకాలు, వ్రణాలను తగ్గిస్తాయి.



సెల్ఫీ విత్ గణేశ

మట్టి గణపయ్యా.. ఇంటికి పదవయ్యా



హాయ్.. ఫ్రెండ్స్. 'సాక్షి' పిలుపు అందుకుని మా ఇంట్లో వినాయక చవితి పూజకు మట్టి ప్రతిమను కొన్నాను. పర్యావరణ పరిరక్షణ కోసం నేను సైతం ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసే బొమ్మలకు దూరంగా ఉన్నాను. మీరూ.. ఈ యజ్ఞంలో పాలుపంచుకోండి. మట్టి ప్రతిమను పూజించండి. ఆ ప్రతిమతో మీ ఫొటో తీసుకుని 'సెల్ఫీ విత్ గణేశ'కు పంపించండి.

– సాయిశిరీష, మొలగనూరు, వాకాడు మండలం

కరక్కాయ గణపతి



కరక్కాయతో తీర్చిదిద్దిన బంకమట్టి గణపతి,

నెల్లూరు నగరంలోని పొగతోటకు చెందిన కళాకారుడు తిరుమలశెట్టి చంద్ర ఔషధ గుణాలు కలిగిన కరక్కాయతో ఏకదంతుడి రూపాన్ని తీర్చిదిద్దారు. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా కరక్కాయలు, మట్టి ప్రతిమతో వినాయకుని తీర్చిదిద్దినట్టు ఆయన తెలిపారు.

– నెల్లూరు(బృందావనం)



తిరుమలశెట్టి చంద్ర (కళాకారుడు)